జైత్ర
మల్టీ స్పెషాలిటీ
హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి

# శ్వేత

JYYOTHI SHWETHA

దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ॥సంపుటి:1 ॥ సంచిక: 101॥ శనివారం ॥ 5-9-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-

05 సెప్టెంబర్ 2026 - శనివారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు శ్రావణ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:06 సూర్యాస్తమయం - సా. 6:23 తిథి నవమి రా. 9:53 వరకు తరువాత దశమి సంస్కృత వారం స్థిర వాసరః నక్షత్రం మృగశిర రా. 9:28 వరకు తరువాత ఆరుద్ర యోగం వజ్ర మ. 12:41 వరకు కరణం తైతుల ఉ. 11:04 వరకు గరజి రా. 9:53 వరకు వర్జ్యం తె. 5:19 నుండి ఉ. 6:48 వరకు దుర్ముహూర్తం ఉ. 7:44 నుండి ఉ. 8:33 వరకు రాహుకాలం ఉ. 9:10 నుండి ఉ. 10:42 వరకు యమగండం మ. 1:46 నుండి మ. 3:19 వరకు గుళికాకాలం ఉ. 6:06 నుండి ఉ. 7:38 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:30 నుండి తె. 5:18 వరకు అమృత ఘడియలు మ. 1:16 నుండి మ. 2:45 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:50 నుండి మ. 12:39 వరకు గమనిక: "౦" అనగా మరుసటి రోజున






## విద్యా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### మద్దూరులో విద్యాసంస్థల నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

- సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, డిగ్రీ కళాశాల పనులపై సమీక్ష
- నిర్మాణాల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు
- భూములు ఇచ్చిన రైతులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సూచన



నారాయణపేట, సెప్టెంబర్ 4 :

నారాయణపేట జిల్లా మద్దూరులో నిర్మాణంలో ఉన్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పరిశీలించారు. జిల్లా పర్యటనలో భాగంగా అక్కడికి చేరుకున్న ముఖ్యమంత్రి విద్యా మౌలిక సదు-పాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను సీఎం పరిశీలించారు.

2

### 10 వేల మంది మహిళలకు చీరలు, పసుపు..

## కుంకుమల పంపిణీ

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రావణ మాస కానుక



2

పిఠాపురం నియోజకవర్గ ప్రజలతో తనకున్న అనుబంధాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి చాటిచెప్పారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా నియోజకవర్గంలోని దాదాపు 10 వేల మంది మహిళలకు చీరలు, పసుపు, కుంకుమలను శ్రావణ మాస కానుకగా అందించారు. పిఠాపురంలోని ప్రముఖ శక్తిపీఠం శ్రీ పురుహూతిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మహిళల కోసం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. వ్రతానికి అవసరమైన పూజా సామగ్రిని ఉచితంగా అందజేసి భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. శ్రీ కుక్కుటేశ్వర స్వామి, శ్రీ పురుహూతిక అమ్మవారి దివ్యక్షేత్రంలో నిర్వహించిన వరలక్ష్మీ వ్రత మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య సాగాయి. వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## శిరీష హత్య కేసులో నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

రూ.5 లక్షల ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు

ఘటనపై సమగ్ర విచారణకు అధికారులకు ఆదేశాలు



## ట్రంప్ జాబితాలో మోదీకే అగ్రస్థానం

జీ20 సదస్సులో మోదీ-ట్రంప్ భేటీపై ఆసక్తి

త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యంపై దృష్టి

క్వాడ్, రక్షణ భాగస్వామ్యానికి మరింత బలం

వాషింగ్టన్, సెప్టెంబర్ 4 :

డిసెంబర్‌లో అమెరికాలో జరగనున్న జీ20 సదస్సు నేపథ్యంలో భారత్-అమెరికా సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ వ్యాఖ్యానించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుళ దేశాల సమావేశంగా మాత్రమే కాకుండా, కీలక ద్వైపాక్షిక చర్చలకు కూడా వేదిక కానుందని పేర్కొన్నారు.



2

### గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సమస్యల

## పరిష్కారానికి చర్యలు

యూనియన్ ప్రతినిధులతో సమావేశమైన

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

యాప్ ఆధారిత రవాణా రంగ సమస్యలపై వినతి



2

## అంతరిక్షంలో మరో మైలురాయి

### ఇస్రో విజయాల వెనుక విజ్ఞాన భారతం

EOS-05 విజయంతో మరోసారి సత్తా చాటిన ఇస్రో

అంతరిక్ష పరిశోధనల్లో భారత సామర్థ్యానికి నిదర్శనం

దేశ భద్రత, విపత్తు నిర్వహణకు కొత్త బలంద

శాస్త్ర సాంకేతిక రంగంలో పెట్టుబడుల అవసరం



## మాతా అమృతానందమయి ఆశీస్సులు పొందిన మంత్రి నారా లోకేశ్

కొల్లం జిల్లాలోని అమృతపురి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

అమృత విశ్వ విద్యాపీఠం, ఆయుర్వేద కళాశాల సందర్శన

మూడు గంటల పాటు ఆశ్రమంలో గడిపిన లోకేశ్

కొల్లం, సెప్టెంబర్ 4: ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం కేరళలోని కొల్లం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన మాతా అమృతానందమయి ఆశ్రమాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమృతపురిగా ప్రసిద్ధి (మిగతా 2వ పేజీలో)

## ఇంటర్ విద్యను రద్దు చేసే ఆలోచనను విరమించుకోవాలి

'సేవ్ ఇంటర్ ఎడ్యుకేషన్' సమావేశంలో ప్రభుత్వంపై విమర్శలు

ఇంటర్ వ్యవస్థను బలోపేతం చేయాలే గానీ తొలగించొద్దని డిమాండ్

అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేయాలని ముఖ్యమంత్రికి కవితసూచన




2

# నేటి రాశి ఫలాలు

**మేషం:** కొన్ని వ్యవహారాలలో సొంత నిర్ణయాలు అంతగా కలిసిరావు. చేపట్టిన పనులు ముందుకు సాగవు. వ్యాపారాలు సాదాసీదాగా సాగుతాయి. ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు వలన తగిన విశ్రాంతి ఉండదు. కుటుంబ సభ్యులతో స్వల్ప విభేదాలు ఉంటాయి. ఆర్థిక ఇబ్బందులు వలన నూతన ఋణ ప్రయత్నాలు చేస్తారు.

**వృషభం:** వ్యాపారాలలో ఆశించిన పురోభివృద్ధి కలుగుతుంది. చేపట్టిన పనులలో శ్రమ ఫలిస్తుంది. నూతన వస్త్ర ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఉద్యోగాలలో పని ఒత్తిడి నుండి బయట పడగలుగుతారు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కొన్ని వ్యవహారాలలో ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మిధునం:** స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. సన్నిహితులతో సఖ్యతగా వ్యవహరిస్తారు. దూరపు బంధువుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. విందువినోదాది కార్యక్రమాలకు ఆహ్వానాలు అందుతాయి. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం:** వ్యాపారపరంగా తీసుకున్నటువంటి నిర్ణయాలు నష్టాలను మిగులుస్తాయి. దూర ప్రయాణాలు వాయిదా వేస్తారు. చేపట్టిన పనులలో శ్రమాధిక్యత పెరుగుతుంది. ఉద్యోగాలలో అధికారుల నుండి సమస్యలు పెరుగుతాయి. వృత్తి వ్యాపారాల్లో తొందరపాటు నిర్ణయాలు పనిచేయవు. కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి.

**సింహం:** చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఉంటాయి. పనులలో వ్యయప్రయాసలు అధికమౌతాయి. బంధువుల నుంచి ఋణ ఒత్తిడులు అధికమౌతాయి. నిరుద్యోగులకు నిరుత్సాహం తప్పదు. దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపార ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితులు ఉంటాయి.

**కన్య:** కుటుంబ సభ్యులతో శుభకార్యాలలో పాల్గొంటారు. వివాదాలకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వ్యాపార, ఉద్యోగాలు ఉత్సాహవంతంగా సాగుతాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**తుల:** వృత్తి వ్యాపారాలు కొంత నిరాశ పరుస్తాయి. బంధుమిత్రులతో మాటపట్టింపులు ఉంటాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. ఉద్యోగాలలో అదనపు పని భారం వలన తగిన విశ్రాంతి ఉండదు. నిరుద్యోగ ప్రయత్నాలు మందగిస్తాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో ప్రతిబంధకాలు ఉంటాయి.

**వృశ్చికం:** స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. చిన్ననాటి మిత్రుల నుంచి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. గృహమున శుభకార్యాలు నిర్వహిస్తారు. వ్యాపారాలు మరింత అనుకూలిస్తాయి. ఉద్యోగాలలో అధికారుల అనుగ్రహం కలుగుతుంది. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు.

**ధనస్సు:** చేపట్టిన పనులు నత్తనడకన సాగుతాయి. ముఖ్యమైన వ్యవహారాలు వ్యయప్రయాసలతో కాని పూర్తి కావు. వ్యాపారాలలో గందరగోళ పరిస్థితులు ఉంటాయి. వృత్తి ఉద్యోగాలలో కొన్ని ఇబ్బందులు తప్పవు. బంధుమిత్రుల నుంచి ఒత్తిడులు అధికమవుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మకరం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. ఆప్తుల నుంచి కీలక సమాచారం అందుతుంది. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారమవుతాయి. సంతానానికి నూతన విద్యావకాశాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** ఉద్యోగాలలో ఆశించిన పదవులు పొందగలుగుతారు. వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి. వ్యాపారాలలో చికాకులు తొలగుతాయి. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు వింటారు. నూతన వాహనయోగం ఉన్నది.

**మీనం:** వృత్తి వ్యాపారాలలో ఆలోచనలు స్థిరంగా ఉండవు. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. నిరుద్యోగ ప్రయత్నాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగాలలో ఇతరుల నుండి ఊహించని సమస్యలు ఎదురవుతాయి. నూతన ఋణ ప్రయత్నాలు అంతగా కలిసిరావు. వాతావరణం గందరగోళంగా ఉంటుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.



# విద్యా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**నారాయణపేట, సెప్టెంబర్ 4 :**

పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం కొనుగోలు చేసి అనంతరం ప్రభుత్వానికి అప్పగించిన భూమిలో ఈ పాఠశాల నిర్మాణం చేపట్టడం విశేషమని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని మొత్తం సందర్శించి నిర్మాణ పనుల నాణ్యత, సదుపాయాలపై అధికారులతో చర్చించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని వసతులు కల్పించాలని సూచించారు. పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలు, విజ్ఞాపనలను స్వయంగా విని అధికారులకు తగిన సూచనలు చేశారు. గతంలో పాఠశాల నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులను ప్రత్యేకంగా గుర్తించి వారితో మాట్లాడారు. భూములు అందించిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మద్దూరులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను సీఎం పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కళాశాల నిర్మాణ స్థలాన్ని సందర్శించి డిజైన్లు, లేఅవుట్‌ను పరిశీలించారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో విస్తరణకు అవకాశం ఉండేలా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట మార్పులు చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. డిగ్రీ కళాశాల భవన నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, భద్రతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి స్థానికులను పలకరిస్తూ వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగుతోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.

# అంతరిక్షంలో మరో మైలురాయి

## ఇస్రో విజయాల వెనుక విజ్ఞాన భారతం

**డెస్క్, సెప్టెంబర్ 4 :**

**భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన +ూాఎ-ఖీ17 ద్వారా జుూా-05 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావడం దేశానికి గర్వకారణం. ఇది కేవలం మరో ఉపగ్రహ ప్రయోగం మాత్రమే కాదు, భారత అంతరిక్ష సామర్థ్యాన్ని ప్రపంచానికి మరోసారి చాటిచెప్పిన ఘట్టం. భూమిని నిరంతరం పరిశీలించే సామర్థ్యంతో రూపొందించిన జుూా-05 భారతదేశపు తొలి జియోసింక్రోనస్ ఇమేజింగ్ ఉపగ్రహంగా గుర్తింపు పొందింది. ఈ విజయం ద్వారా అంతరిక్ష రంగంలో భారత్ మరింత బలపడిందనే విషయం స్పష్టమవుతోంది.**

ఇటీవలి కాలంలో కొన్ని మిషన్లలో ఎదురైన వైఫల్యాల నేపథ్యంలో ఈ ప్రయోగం ప్రాధాన్యం మరింత పెరిగింది. శాస్త్రీయ పరిశోధనల్లో విజయాలు, వైఫల్యాలు సహజమే. అయితే ప్రతి వైఫల్యాన్ని పాఠంగా మార్చుకుని మరింత సమర్థంగా ముందుకు సాగడం గొప్ప సంస్థల లక్షణం. జుూా–05 విజయం ఇస్రో శాస్త్రవేత్తల పట్టుదల, నిబద్ధత, సాంకేతిక నైపుణ్యానికి నిదర్శనం. ఎన్నో నెలల కృషి, ప్రణాళిక, పరీక్షల ఫలితమే ఈ విజయం. జుూా–05 ప్రత్యేకత ఏమిటంటే, ఇది భూమికి దాదాపు 36 వేల కిలోమీటర్ల ఎత్తులో జియోసింక్రోనస్ కక్ష్య నుంచి భారత భూభాగాన్ని నిరంతరం పరిశీలించగలదు. సాధారణ భూ పరిశీలన ఉపగ్రహాలు ఒక ప్రాంతాన్ని నిర్దిష్ట వ్యవధిలో మాత్రమే గమనిస్తే, ఈ ఉపగ్రహం ఒకే ప్రాంతంపై నిరంతర నిఘా ఉంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. దీంతో వాతావరణ మార్పులు, తుఫానులు, వరదలు, అగ్నిప్రమాదాలు వంటి పరిణామాలను వేగంగా గుర్తించడం సాధ్యమవుతుంది. దేశ భద్రత పరంగా కూడా ఈ మిషన్ కీలకమైనది. సరిహద్దు ప్రాంతాల పరిశీలన, సముద్ర తీర ప్రాంతాల పర్యవేక్షణ, వ్యూహాత్మక సమాచార సేకరణలో జుూా–05 ముఖ్యపాత్ర పోషించనుంది. ఆధునిక ప్రపంచంలో సమాచారమే శక్తి. భూమిపై జరుగుతున్న మార్పులను వేగంగా గుర్తించే సామర్థ్యం ఒక దేశ భద్రతా వ్యవస్థకు ఎంతో అవసరం. ఈ కోణంలో చూస్తే జుూా–05 కేవలం శాస్త్రీయ విజయమే కాకుండా వ్యూహాత్మక ఆస్తిగా కూడా నిలుస్తుంది. వ్యవసాయ రంగానికి కూడా ఈ ఉపగ్రహం ద్వారా గణనీయమైన ప్రయోజనాలు లభించే అవకాశం ఉంది. పంటల పరిస్థితి, వర్షపాతం ప్రభావం, భూవినియోగ మార్పులు, నీటి వనరుల స్థితి వంటి అంశాలపై సమయానుకూల సమాచారం అందించవచ్చు.

# ఇంటర్ విద్యను రద్దు చేసే ఆలోచనను విరమించుకోవాలి: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, సెప్టెంబర్ 4 :**

ఇంటర్ విద్యను రద్దు చేయాలనే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన "సేవ్ ఇంటర్ ఎడ్యుకేషన్ జంగ్ సైరన్" సమావేశంలో పాల్గొన్న ఆమె, ఇంటర్మీడియేట్ వ్యవస్థ రాష్ట్ర విద్యా రంగానికి బలమైన పునాదిగా నిలిచిందన్నారు. ఈ వ్యవస్థను తొలగించాలనే ప్రయత్నాలు విద్యార్థుల భవిష్యత్తుకు హానికరమని హెచ్చరించారు. ఇంటర్మీడియేట్ విద్య వల్ల తాను కూడా ఎంతో ప్రయోజనం పొందిన వ్యక్తినని కవిత పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో వచ్చిన సానుకూల మార్పుల ఫలితంగానే ఇంటర్ విద్య ఏర్పడిందని, తెలుగు రాష్ట్రాల్లో ఈ విధానం దేశంలోనే అత్యుత్తమంగా కొనసాగుతోందన్నారు. ప్రపంచ స్థాయి సంస్థల్లో పనిచేస్తున్న అనేక మంది ప్రతిభావంతులైన ఇంజనీర్లు, నిపుణులు ఈ విద్యా విధానం ద్వారా ఎదిగారని తెలిపారు. అందువల్ల ఇంటర్ విద్యను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందే తప్ప, తొలగించాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్య వంటి కీలక అంశాలపై విధాన నిర్ణయాలు తీసుకునే ముందు మేధావులు, విద్యా నిపుణులు, సంబంధిత వర్గాలతో సమగ్ర చర్చలు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఒక సమావేశంలో ఇంటర్ అడ్మిషన్లు నిలిపివేయాలని ప్రకటించడం, అనంతరం బోర్డు ప్రవేశాల ప్రకటనలు విడుదల చేయడం ప్రభుత్వంలో స్పష్టత లోపాన్ని సూచిస్తోందని విమర్శిం చారు.

# గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు

## డ్రైవర్ల సంక్షేమం, ప్రయాణికులకు మెరుగైన సేవలే లక్ష్యమన్న మంత్రి

**హైదరాబాద్, సెప్టెంబర్ 4 :**

గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు శుక్రవారం మంత్రి క్వార్టర్స్‌లో ఆయనను కలిసి ఆటో, క్యాబ్, యాప్ ఆధారిత రవాణా రంగానికి సంబంధించిన పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను యూనియన్ ప్రతినిధులు అభినందించారు. 2012 తర్వాత ఆటో ఛార్జీల పెంపుపై ప్రభుత్వం ముందడుగు వేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పెరుగుతున్న జీవన వ్యయాలు, ఇంధన ధరలు, నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని రవాణా రంగ కార్మికులకు మరింత సహాయం అవసరమని పేర్కొన్నారు. మోటార్ వెహికల్ అగ్రిగేటర్ మార్గదర్శకాలను త్వరితగతిన అమలు చేయాలని యూనియన్ ప్రతినిధులు కోరారు. యాప్ ఆధారిత రవాణా సేవల్లో పనిచేస్తున్న ఆటో, క్యాబ్, సరుకు రవాణా వాహనాల డ్రైవర్లకు న్యాయం జరిగేలా స్పష్టమైన నిబంధనలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. రంగంలో పారదర్శకత, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఓలా, ఉబెర్, రాపిడో, పోర్టర్ వంటి యాప్ ఆధారిత రవాణా సంస్థలపై నియంత్రణకు సంబంధించి మోటార్ వెహికల్ అగ్రిగేటర్ మార్గదర్శకాలు--2025ను సమర్థవంతంగా అమలు చేయాలని యూనియన్ ప్రతినిధులు సూచించారు. ప్రభుత్వం నిర్ణయించే కనీస బేస్ ఛార్జీ, కిలోమీటర్ ఛార్జీ, నిమిషం ఛార్జీలను తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనివల్ల డ్రైవర్ల ఆదాయం మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. యాప్ ఆధారిత ప్రయాణీకుల, సరుకుల రవాణాకు ఉపయోగించే ప్రైవేట్ వాహనాల విషయంలో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కూడా యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అవసరమైన చోట మోటార్ వెహికల్స్ చట్టం--1988 ప్రకారం వాణిజ్య రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేయాలని కోరారు. అలాగే పెరుగుతున్న ఇంధన ధరలు, వాహన నిర్వహణ వ్యయాలను దృష్టిలో ఉంచుకుని హైర్ వెహికల్ ఛార్జీల పెంపుపై కూడా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ ప్రతినిధులు సమర్పించిన అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆటో, క్యాబ్, గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్ల సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకునేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# శిరీష హత్య కేసులో నిందితుడికి శిక్ష పడేలా చర్యలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి**

**రూ.5 లక్షల ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు**

**ఘటనపై సమగ్ర విచారణకు అధికారులకు ఆదేశాలు**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 4 :**

ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన స్టాఫ్ నర్స్ ఊకే శిరీష హత్య ఘటనపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, మృతురాలి తల్లి మరియు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబానికి పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ అంకిత్, స్థానిక ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, కోరం కనకయ్య తదితరుల సమక్షంలో మంత్రి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందజేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రొసీడింగ్స్‌తో పాటు రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. శిరీష హత్యకు కారణమైన నిందితుడిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. కేసు విచారణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఘటనాస్థల వసతి గృహాన్ని వెంటనే తనిఖీ చేయాలని సంబంధిత పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు. భద్రతా ప్రమాణాలు, నిర్వహణలో లోపాలపై పూర్తి నివేదిక సమర్పించాలని సూచించారు. అవసరమైతే వసతి గృహం, ఆసుపత్రి నిర్వహణపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఘటనలో ఏవైనా నిర్లక్ష్యాలు లేదా బాధ్యతారాహిత్యం ఉన్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఆసుపత్రి, వసతి గృహ నిర్వహణకు బాధ్యులైన వారిపై విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకునేలా చూడాలని సూచించారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ పడదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. మహిళల భద్రత, రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. శిరీష హత్య కేసులో దోషులు తప్పించుకోకుండా చట్టపరమైన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

**మాతా అమృతానందమయి ఆశీస్సులు పొందిన**

# మంత్రి నారా లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఈ ఆశ్రమంలో మాతా అమృతానందమయిని కలిసి ఆమె ఆశీస్సులు పొందారు. ఇది పూర్తిగా వ్యక్తిగత పర్యటనగా జరిగినట్లు సమాచారం. రాజకీయ, ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఆధ్యాత్మిక వాతావరణంలో కొంత సమయం గడిపినట్లు తెలిసింది. ఆశ్రమానికి చేరుకున్న లోకేశ్‌కు అక్కడి ప్రతినిధులు, నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలో ఉన్న కాళీమాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాల్గొన్నట్లు ఆశ్రమ వర్గాలు వెల్లడించాయి. అనంతరం ఆశ్రమంలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ అక్కడి ఆధ్యాత్మిక కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ప్రధాన ఆకర్షణగా మాతా అమృతానందమయితో జరిగిన భేటీ నిలిచింది. అమ్మను దర్శించుకున్న లోకేశ్ ఆమె ఆశీస్సులు పొందారు. సమాజ సేవ, విద్య, వైద్య రంగాల్లో ఆశ్రమం నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి కూడా చర్చించినట్లు తెలిసింది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకురాలిగా పేరొందిన మాతా అమృతానందమయిని కలవడం తనకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందని లోకేశ్ పేర్కొన్నారు. ఆశ్రమంలో దాదాపు మూడు గంటల పాటు గడిపిన లోకేశ్ అక్కడి సంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆశ్రమంలోని గజరాజులకు స్వయంగా

# పవన్ కళ్యాణ్ శ్రావణ మాస కానుక

**పిఠాపురం, సెప్టెంబర్ 4 :**

వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వరలక్ష్మీ దేవిని ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. గణపతి పూజ, కలశ పూజ, అష్టోత్తర శతనామావళి, వరలక్ష్మీ స్తోత్రాలు, షోడశోపచార పూజలను సంప్రదా యబద్ధంగా నిర్వహించి భక్తులకు వ్రత మహిమను వివరించారు. వ్రత కార్యక్రమాలకు ముందు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలను ప్రారంభిం చారు. వేలాది మంది మహిళలు కుటుంబ సంక్షేమం, ఐశ్వర్యం, ఆరోగ్యం కోసం అమ్మవారిని ప్రార్థిస్తూ భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని వేద పండితులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళల సౌకర్యా ర్థం వరలక్ష్మీ వ్రతాన్ని ఐదు విడతలుగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు విడతల వారీగా పూజా కార్యక్రమాలు నిర్వహించి వేలాది మంది మహిళలు పాల్గొనేలా చర్యలు చేపట్టారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా వ్రతాన్ని ఆచరించే అవకాశం లభించింది. భక్తుల భద్రత, సౌకర్యాల కోసం పోలీసులు, ఆలయ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, జనసేన పార్టీ వాలంటీర్లు సమన్వయంతో పనిచేశారు.

శ్వేత

# సంపాదకీయం

శనివారం 5-9-2026

## ఏఐకి పెరిగిన ఆదరణ

నేటి యుగంలో ఎఐకి ఆదరణ బాగా పెరింగిందని చెప్పుకోవాలి. ప్రతీ సంస్థ దాదాపు ఎఐపై ఆధారపడటం మేడలు పెట్టాయి. ఆ దిశగా భారతదేశంలో 2024-2026 మధ్య ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంబంధిత ఉద్యోగాల జీతాలు 23 శాతం పెరిగాయని, అదే సమయంలో కొన్ని సాంప్రదాయ టెక్నాలజీ ఉద్యోగాల జీతాలు తగ్గాయని, ఇది ఉద్యోగ మార్కెట్‌లో వేతన వ్యత్యాసాన్ని పెంచుతోందని తెలిపింది. జాబ్స్ ప్లాట్‌ఫామ్ ఫౌండిట్ విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం, గత సంవత్సరం ఏఐ రంగం వార్షిక ప్రాతిపదికన 12 శాతం జీతాల వృద్ధిని నమోదు చేసింది. ఇది పరిశీలించిన విభాగాలలో అత్యధికం. దీని తర్వాతి స్థానాల్లో కంప్యూటర్ అండ్ నెట్‌వర్క్ సెక్యూరిటీ- సెమీకండక్టర్స్ చెరో 9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. గత రెండేళ్లుగా కంప్యూటర్ హార్డ్‌వేర్ మరియు ఇ-కామర్స్ వంటి రంగాలలో జీతాలు తగ్గుముఖం పట్టగా, ఐటీ సేవల రంగంలో జీతాలు స్తంభించిపోయాయని నివేదిక పేర్కొంది. 0-3 సంవత్సరాల అనుభవం ఉన్న ఎంట్రీ-లెవల్ ఏఐ నిపుణులు సంవత్సరానికి రూ. 8.87-15.41 సంపాదిస్తుండగా, 15 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం ఉన్నవారికి ఇది రూ. 70.99-89.24 లక్షల వరకు పెరుగుతుంది. ఏఐ వేతనాలు ప్రాంతాన్ని బట్టి గణనీయంగా మారుతూ ఉంటాయి. ఇది ప్రత్యేక నైపుణ్యం ఉన్న యజమానులు, పరిణతి చెందిన టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లు ఎక్కడ కేంద్రీకృతమై ఉన్నాయో ప్రతిబింబిస్తుంది. ఉత్పత్తి సంస్థలు, ఏఐ-కేంద్రీకృత స్టార్టప్‌లు, ప్రపంచ సామర్థ్య కేంద్రాల సాంద్రత కారణంగా, బెంగళూరు భారతదేశంలో అత్యధిక వేతనాలు ఇచ్చే మార్కెట్‌గా కొనసాగుతోంది. బెంగళూరులో సీనియర్ ఏఐ నిపుణులు సంవత్సరానికి రూ. 61.70-91.25 లక్షలు సంపాదిస్తున్నారు. ఇది ఎన్‌సిఆర్ లేదా ముంబై కంటే సుమారు 10-15 శాతం ఎక్కువ, సీనియర్ స్థాయిలో చెన్నై కంటే 40 శాతం వరకు అధికం. విస్తరిస్తున్న జిసిసి, ఉత్పత్తి ఇంజనీరింగ్ పెట్టుబడుల మద్దతుతో హైదరాబాద్ దీనికి గట్టి పోటీదారుగా ఎదుగుతోంది.

సైబర్‌సెక్యూరిటీ రంగంలో గరిష్ట వేతన పరిమితి సంవత్సరానికి రూ. 97.81 లక్షలు, ఇది పరిశీలించిన అన్ని విభాగాలలోకెల్లా అత్యధికమని నివేదిక పేర్కొంది. దీనికి విరుద్ధంగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ- ఐటి సర్వీసెస్‌లో ప్రారంభ వేతనం సంవత్సరానికి రూ. 2.68-5.08 లక్షలతో మొదలై, 15 ఏళ్లకు పైబడిన వారికి సంవత్సరానికి రూ. 57.55--72.13 లక్షలకు చేరుకుంటుంది. గత ఏడాదితో పోలిస్తే ఈ రెండు విభాగాలలోనూ వేతనాల్లో 1 శాతం తగ్గుదల నమోదైంది. కంపెనీలు దేనికి అధిక వేతనం చెల్లించాలనే విషయంలో ఎంపిక చేసుకుంటున్నాయి. కేవలం అనుభవం మాత్రమే ఇకపై అత్యధిక జీతాల పెంపును అందించడం లేదు. ఒక నైపుణ్యం వ్యాపారానికి అవసరమైన సామర్థ్య లోపాన్ని పూరిస్తుందా లేదా అన్నదే ముఖ్యం. అది ఏఐ వ్యవస్థలను నిర్మించడం, మౌలిక సదుపాయాలను భద్రపరచడం, ఫ్యాక్టరీలను ఆటోమేట్ చేయడం లేదా ప్రత్యేకమైన ఆరోగ్య సంరక్షణను అందించడం వంటివి కావచ్చునని ఫౌండిట్ సీఈఓ తరుణ్ సిన్హా అన్నారు.

వ్యాపార అవసరాలు మారుతున్న కొద్దీ, తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ, నవీకరించుకునే వారి జీతాలు కూడా క్రమంగా పెరుగుతాయని నిపుణులు అర్థం చేసుకోవాలని సిన్హా అన్నారు. టెక్నాలజీ రంగం వెలుపల జీతాల పెరుగుదల, కొత్త సామర్థ్యాలను పెంపొందించుకునే రంగాలలో కేంద్రీకృతమై ఉంది. గత రెండేళ్లలో, సెమీకండక్టర్ల రంగంలో 17 శాతం (మొదట 7 శాతం, ఆ తర్వాత 9 శాతం), ఇండస్ట్రియల్ ఆటోమేషన్ రంగంలో 13 శాతం (మొదట 5 శాతం, ఆ తర్వాత 8 శాతం) జీతాలు పెరిగాయి. ఈ రెండూ గత రెండేళ్లలో మరింత వేగవంతమయ్యాయి. ఇండస్ట్రియల్ ఆటోమేషన్‌లో సీనియర్ జీతాలు రూ. 58.90 లక్షల వార్షిక ప్యాకేజీకి, సెమీకండక్టర్లలో రూ. 48.49 లక్షల వార్షిక ప్యాకేజీకి చేరుకున్నాయి. గత ఏడాది ఆటోమోటివ్ రంగం 6 శాతం వృద్ధిని నమోదు చేసింది. మెడికల్ ప్రాక్టీస్ రంగంలో 8 శాతం జీతాల పెరుగుదల, సీనియర్ జీతాలు రూ. 56.70 లక్షల వార్షిక ప్యాకేజీకి చేరాయి. దీని తర్వాత మెడికల్ డివైసెస్ రంగంలో 6 శాతం, ఫార్మాస్యూటికల్స్ రంగంలో 4 శాతం వృద్ధి నమోదైంది. ఇక ఇదే కోణంలో ఎఇ కి ఆదరణ పెరిగితే ఆ రంగంలో రాణించే నిపుణులకు తిరుగుండదనేది నిపుణుల వాదన.

## ముఖ్యమంత్రి కొడంగల్ పర్యటనకు పోలీసుల విస్తృత బందోబస్తు



**భద్రతా ఏర్పాట్లపై సిబ్బందికి అధికారుల దిశానిర్దేశం**

**ట్రాఫిక్ నియంత్రణ, వీఐపీ కదలికలపై ప్రత్యేక సూచనలు**

**అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని పోలీసులకు ఆదేశాలు**

**వికారాబాద్, సెప్టెంబర్ 4 :**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటన నేపథ్యంలో వికారాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ రాజేష్ మీనా పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పర్యటన ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా జరిగేలా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో ముఖ్యమంత్రి రాకపోకలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను అధికారులు సమీక్షించారు. వీఐపీ కదలికల సమయంలో అనుసరించాల్సిన భద్రతా ప్రోటోకాల్‌పై పోలీసులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. పర్యటన మార్గాల్లో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులు సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలపై కూడా ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. పర్యటన జరిగే ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. భద్రతా పరమైన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పాల్గొనే

## భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**మంత్రి పొంగులేటి**

**శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

**ముక్కోటి, శ్రీరామనవమి నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశాలు**



**భద్రాచలం, సెప్టెంబర్ 4 :**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణలతో కలిసి భద్రాచలం ఆలయాన్ని సందర్శించిన మంత్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలతో సత్కరించారు. దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిత్రకూట మండపం, గోశాల, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయ మార్గం, ఉత్తర ద్వారం, మాడవీధులు, రామాలయం పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. పనుల నాణ్యత, అమలు విధానం, పూర్తి చేసే గడువులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఉత్సవాల నాటికి ఉత్తర ద్వారం పనులను పూర్తి చేయాలని, అలాగే శ్రీరామనవమి సమయానికి మిగిలిన ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్ట్‌లు, సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. రానున్న 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని గోదావరి ఘాట్లు, పరివాహక ప్రాంతాల అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు భద్రాచలానికి వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలని తెలిపారు. భక్తుల రాకపోకలు, స్నాన ఘాట్లు, పారిశుధ్యం, రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

## కొండా సురేఖ కీలక నిర్ణయంపై ఉత్కంఠ

**"నిరీక్షణ ముగిసింది" అంటూ సోషల్ మీడియాలో సంకేతం**

**రేవంత్ రెడ్డికి సవాల్ విసిరిన సుస్మిత**

**కొండా కుటుంబం తదుపరి అడుగుపై రాజకీయ వర్గాల్లో చర్చ**



**హైదరాబాద్, సెప్టెంబర్ 4 :**

మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ అయిన తర్వాత మాజీ మంత్రి కొండా సురేఖ ఎట్టకేలకు తన మౌనాన్ని వీడారు. త్వరలోనే ఓ కీలక నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. "నిరీక్షణ ముగిసింది.. త్వరలో కీలక నిర్ణయాన్ని ప్రకటిస్తా" అంటూ ఆమె చేసిన పోస్ట్ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఆమె తీసుకోబోయే నిర్ణయం ఏమిటన్న దానిపై కాంగ్రెస్ శ్రేణులతో పాటు రాజకీయ వర్గాల్లోనూ ఉత్కంఠ నెలకొంది. కొండా సురేఖ పోస్ట్ వెలువడిన వెంటనే రాజకీయ విశ్లేషణలు మొదలయ్యాయి. ఆమె భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై వివిధ రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మంత్రి పదవి నుంచి తొలగింపునకు గురైన తర్వాత కొంతకాలంగా మౌనం పాటించిన సురేఖ ఇప్పుడు కీలక ప్రకటనకు సిద్ధమవుతున్నట్లు సంకేతాలు ఇవ్వడంతో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశాలపై చర్చ జరుగుతోంది. ఆమె నిర్ణయం కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్న ఆసక్తి కూడా వ్యక్తమవుతోందొ ఇదిలా ఉండగా, తన తల్లిని మంత్రి పదవి నుంచి తొలగించడంపై కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన తల్లిపై ప్రత్యక్షంగా పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. తాను రేవంత్ రెడ్డి కుటుంబానికి సంబంధించిన అవినీతి అంశాలపై వ్యక్తిగతంగా మాట్లాడానని, అయితే తన వ్యాఖ్యల కారణంగా తన తల్లిపై చర్యలు తీసుకోవడం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. తన అభిప్రాయాలకు పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తన తల్లి ఎదుర్కొంటున్న పరిస్థితిని చూసి తీవ్ర మనోవేదనకు గురవుతున్నానని సుస్మిత తెలిపారు. "నా తల్లిని ఇలా చూడటం బాధగా ఉంది. ఈ విషయంలో నేను రేవంత్ రెడ్డిని శపిస్తున్నాను" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సుస్మిత స్పందనతో కొండా కుటుంబం అసంతృప్తి బహిర్గతమైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకత్వం ఎలా స్పందిస్తుందన్న దానిపైనా దృష్టి నెలకొంది. మరో వైపు, కొండా సురేఖ భర్త కొండా మురళి ఇటీవల ప్రదర్శించిన వైఖరి కూడా రాజకీయ చర్చలకు కేంద్రబిందువుగా మారింది.

మీసాలు మెలివేస్తూ కనిపించిన ఆయన హావభావాలు రాజకీయ సంకే తాలుగా మారాయని కొందరు విశ్లేషిస్తున్నారు. కొండా కుటుంబం తదుపరి కార్యాచరణపై ఉద్దేశ పూర్వకంగా సంకేతాలు ఇస్తోందా అనే చర్చ రాజకీ య వర్గాల్లో కొనసాగుతోంది. ఈ పరిణామాలు భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై కొత్త ఊహాగానాలకు కారణమవుతున్నాయి.



## కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

చిలుకూరు, మన దీపం, సెప్టెంబర్ 4: చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పింద్రాతి హనుమంతరావు జన్మదిన వేడుకలను శుక్రవారం మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి హనుమంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శోభన్, మహేష్, నరసింహారావు, నాగరాజు, వంశీ, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిలుకూరులో ఘనంగా ఉట్ల పండుగ

చిలుకూరు, మన దీపం, సెప్టెంబర్ 4: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని చిలుకూరు మండల కేంద్రంలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. సాయంత్రం భక్తుల సందడి మధ్య సంప్రదాయబద్ధంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి శరశ్చంద్ర ప్రారంభించారు. ఆలయ అర్చకులు సిరికొండ అనంత కృష్ణమాచార్యులు, సిరికొండ పృథ్వి ఆచార్యులు ఆధ్వర్యంలో యాదవులు ఉత్సాహంగా ఉట్లు కొట్టి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు పట్టుగొమ్మలుగా నిలుస్తాయని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చిలుకూరు, మన దీపం, సెప్టెంబర్ 4: చిలుకూరు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-4లో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అంగన్వాడీ టీచర్ సిరికొండ కవిత మాట్లాడుతూ చిన్నారులకు బాల్యదశ నుంచే పురాణ గాథలు, వాటిలోని నీతిని పరిచయం చేయడం ద్వారా వారిలో మంచి విలువలు పెంపొందుతాయని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.



## అగ్రికల్చర్ అడ్తి అసోసియేషన్ నూతన భవనానికి శంకుస్థాపన

సూర్యాపేట, సెప్టెంబర్ 4 (మన దీపం):

అగ్రికల్చర్ అడ్తి అసోసియేషన్ సభ్యుల సంక్షేమంతో పాటు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త మార్కెట్ సమీపంలో నిర్మించనున్న అగ్రికల్చర్ అడ్తి అసోసియేషన్ నూతన భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు అడ్తీలకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. నూతన భవనం నిర్మాణం పూర్తయితే అసోసియేషన్ సభ్యులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. మార్కెట్ అభివృద్ధికి వ్యాపారులు, రైతులు, సంబంధిత వర్గాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ముక్రం, మార్కెట్ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, అగ్రికల్చర్ అడ్తి అసోసియేషన్ అధ్యక్షుడు తుడి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల రవి, ఉప్పల నరసింహారావు, ఇమ్మడి శ్రీనివాస్, సోమ సోమేశ్వరరావు, బోనగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని జన్మదినం.. సామాన్యుడి రాజ్యసాధనకు ఆయుధం

**రాజ్యాధికారానికి ఆనాడు యుద్ధం.. ఈనాడు ఓటే మార్గం**

**బీసీ నాయకుడు లివట్టే జానయ్య యాదవ్‌లి**

హైదరాబాద్, మన దీపం:



శ్రీకృష్ణ జన్మదినాన్ని కేవలం భక్తి, పూజలు, ఉత్సవాలకే పరిమితం చేయకుండా అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికార సాధనకు సంకల్పం తీసుకునే రోజుగా మలుచుకోవాలని బీసీ నాయకుడు లివట్టే జానయ్య యాదవ్‌లి పిలుపునిచ్చారు. శ్రీకృష్ణుడి జీవితం నుంచి పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకొని సామాజిక న్యాయ సాధనకు జన్మాష్టమిని ఒక చైతన్య వేదికగా మార్చుకోవాలని కోరారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట బీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మదిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లిజానయ్య యాదవ్‌లి మాట్లాడుతూ, "శ్రీకృష్ణుడి జీవితం కేవలం ఆధ్యాత్మిక చరిత్ర కాదు.. కష్టాలను ఎదుర్కొని లక్ష్యాన్ని సాధించేందుకు అవసరమైన ధైర్యం, వ్యూహం, పోరాటానికి ప్రతీక" అని పేర్కొన్నారు. బీసీల రాజ్యాధికార ఆకాంక్షకు యుగయుగాలుగా మార్గదర్శనం చేసిన మహనీయుల్లో శ్రీకృష్ణుడికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. పుట్టుక నుంచే అనేక గండాలను ఎదుర్కొన్న శ్రీకృష్ణుడు ప్రతి అవరోధాన్ని అధిగమిస్తూ చివరకు విజయతీరాలకు చేరారని, అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని భావితరాలకు అందించారని పేర్కొన్నారు. అందుకే శ్రీకృష్ణుడి జీవితాన్ని కేవలం పూజించడం కాకుండా ఆయనలోని పోరాట స్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ పేదలు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారంలో వారి జనాభాకు తగిన భాగస్వామ్యం పూర్తిస్థాయిలో అందకపోవడం బాధాకరమన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు రాజకీయంగా కూడా నిర్ణయాత్మక శక్తిగా ఎదిగినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని చెప్పారు. "ఆనాటి పరిస్థితుల్లో రాజ్యాధికారానికి యుద్ధం ఒక మార్గమైతే.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈనాడు ఓటే ఆయుధం. మన చేతిలో ఉన్న ఓటు విలువను గుర్తించి, దానిని సామాజిక న్యాయం సాధించే శక్తిగా మార్చుకోవాలి" అని జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శ్రీకృష్ణ జన్మదినం ప్రతి ఏటా ఒక ఉత్సవంగా వచ్చి వెళ్లిపోకుండా, అట్టడుగు వర్గాల్లో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించే సందర్భంగా మారాలని ఆకాంక్షించారు. "పూజతో పాటు చైతన్యం.. భక్తితో పాటు హక్కుల కోసం సంకల్పం.. ఉత్సవంతో పాటు రాజ్యాధికార లక్ష్యం ఉండాలి" అని పేర్కొన్నారు. బీసీ యువత, విద్యార్థులు విద్యతో పాటు సామాజిక, రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకొని సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు సాగాలని కోరారు. శ్రీకృష్ణ జన్మదినాన్ని సామాజిక న్యాయ సందేశంతో నిర్వహించిన బీసీ విద్యార్థులను, కార్యక్రమ నిర్వాహకులను లివట్టే జానయ్య యాదవ్‌లి అభినందించారు .ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం వ్య వస్థాపకులు చిరంజీవులు, బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్, జై గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీరజ గౌడ్, బీసీ ఫ్రంట్ చైర్మన్ వాసు కె యాదవ్, తెలంగాణ జార్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, బీసీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్న రాములు ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, 46 శాతం బీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అవ్వార్ వేణు కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు, విద్యార్థులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# కొరివి కృష్ణస్వామి అమరత్వం బీసీలకు మార్గదర్శనం

**సామాజిక న్యాయం కోసం మరో బలమైన ఉద్యమం అవసరం**

**మండల్ స్ఫూర్తితో రాజకీయ సాధికారత సాధించాలి**

**బీసీ రాష్ట్ర నాయకులు వట్టె జానయ్య యాదవ్**

హైదరాబాద్, మన దీపం:



దేశ జనాభాలో గణనీయమైన భాగంగా ఉన్న వెనుకబడిన వర్గాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తమకు దక్కాల్సిన వాటా కోసం దశాబ్దాలుగా పోరాడుతున్నాయని, ఆ ఉద్యమ చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని బీసీలంతా ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ రాష్ట్ర నాయకులు వట్టె జానయ్య యాదవ్ అన్నారు. హైదరాబాద్ రత్న, బహుజన ఆశాజ్యోతి, హైదరాబాద్ మాజీ మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 133వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి వట్టె జానయ్య యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల సామాజిక న్యాయ పోరాటానికి సుదీర్ఘమైన చరిత్ర ఉందన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయ అధికారంలో సమాన అవకాశాల కోసం అనేక తరాలు ఉద్యమించాయని గుర్తుచేశారు. స్వాతంత్ర్యానంతరం ఏర్పాటు చేసిన కాకా కాలేల్కర్ కమిషన్ నుంచి మండల్ కమిషన్ వరకు వెనుకబడిన వర్గాల స్థితిగతులపై అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మండల్ కమిషన్ సిఫారసుల అమలు దేశ బీసీ ఉద్యమ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందన్నారు. "మండల్ ఉద్యమం బీసీలకు కేవలం రిజర్వేషన్ల అంశాన్ని మాత్రమే ముందుకు తీసుకురాలేదు. జనాభాలో తమ వాటా ఎంత? పాలనలో తమ ప్రాతినిధ్యం ఎంత? దేశ సంపద, అవకాశాల్లో తమకు దక్కుతున్న వాటా ఎంత? అనే ప్రశ్నలను దేశ రాజకీయ ఎజెండాపైకి తీసుకొచ్చింది" అని జానయ్య యాదవ్ పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సామాజిక న్యాయం మరింత బలపడుతుందని బీసీలు ఆశించారని, అయితే ఇప్పటికీ అనేక రంగాల్లో వివక్ష, తగిన ప్రాతినిధ్యం లేకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదుగుతున్న బీసీ నాయకులపై దాడులు, రాజకీయ అణచివేత ధోరణులు చోటుచేసుకోవడం ఆందోళనకరమన్నారు. ఇటీవల ఒక బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలగించిన పరిణామాన్ని ప్రస్తావిస్తూ, దీనిని బీసీ సమాజం తీవ్రంగా పరిగణిస్తోందని అన్నారు. రాజకీయ పార్టీల్లో క్రమశిక్షణ అందరికీ ఒకే విధంగా వర్తించాలని, సామాజిక నేపథ్యాన్ని బట్టి ఒకరికి ఒక న్యాయం, మరొకరికి మరో న్యాయం ఉండకూడదని స్పష్టం చేశారు.

# రైల్వే పోరాటానికి ముస్లిం సమాజం సంపూర్ణ మద్దతు

**రైలు సాధించే వరకు ఉద్యమంలో భాగస్వాములమవుతాం**

**పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ముస్లిం పెద్దల సన్నాహక సమావేశం**

**వచ్చే శుక్రవారానికి ర్యాలీ వాయిదా**

సూర్యాపేట, సెప్టెంబర్ 4 (మన దీపం):




సూర్యాపేటకు రైల్వే సాధించాలనే ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే వరకు కొనసాగే ఉద్యమంలో ముస్లిం సమాజం క్రియాశీలకంగా భాగస్వామ్యం అవుతుందని ముస్లిం మత పెద్దలు, ప్రముఖులు ప్రకటించారు. రైల్వే సాధన ఉద్యమానికి సంఘీభావంగా శుక్రవారం నిర్వహించాల్సిన ముస్లిం సమాజం ర్యాలీ కొన్ని అనివార్య కారణాల వల్ల వచ్చే శుక్రవారానికి వాయిదా పడింది. ఈ నేపథ్యంలో సూర్యాపేట పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ముస్లిం మత పెద్ద హాఫిజ్ ఖలీల్ సాబ్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దాదాపు 50 మంది ముస్లిం మత పెద్దలు, ప్రముఖులు పాల్గొని సూర్యాపేట రైల్వే సాధన ఉద్యమంపై చర్చించారు. ఈ సందర్భంగా హాఫిజ్ ఖలీల్ సాబ్, కౌన్సిలర్ ఫారూఖ్, చోటి మజీద్ ప్రెసిడెంట్ గయాజ్ భాయ్, మాజీ షాదీఖానా చైర్మన్ కరాటే సయ్యద్, ఆవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి జహంగీర్ భాయ్, ఆర్టీసీ గౌస్ భాయ్ ప్రసంగించారు. సూర్యాపేటకు రైల్వే అనేది ఏ ఒక్క వర్గానికో, మతానికో సంబంధించిన అంశం కాదని, అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే ప్రజా అవసరమని వారు పేర్కొన్నారు. హైదరాబాద్--విజయవాడ మధ్య కీలక కేంద్రంగా ఉన్న సూర్యాపేటకు సాధారణ రైల్వే మార్గం అవసరమని, సామాన్య ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులకు రైలు ప్రయాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సూర్యాపేటకు రైలు సాధించేంత వరకు జరిగే ప్రజా పోరాటంలో ముస్లిం సమాజం తన వంతు పాత్రను తప్పకుండా నిర్వర్తిస్తుందని, రైల్వే సాధన కోసం చేపట్టే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని వారు ప్రకటించారు. వచ్చే శుక్రవారం నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేసేందుకు ముస్లిం సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వాములను చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సన్నాహక సమావేశంలో మౌలానా గాలిబ్, మౌలానా రఫిక్ సాహెబ్, హఫీజ్ బాసిత్, హఫీజ్ రెహమాన్, హఫీజ్ అబ్దుల్ అజీజ్, హఫీజ్ ఇమ్రాన్, ఇస్మాయిల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# సలీం షరీఫ్‌కు రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ పురస్కారం

**మూడు దశాబ్దాల అంకితభావానికి దక్కిన అరుదైన గౌరవం**

**విద్యార్థుల విజయాలు.. పాఠశాల అభివృద్ధిలో చెరగని ముద్ర**

కోదాడ, సెప్టెంబర్ 4 (మన దీపం):



విద్యారంగంలో దాదాపు మూడు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తూ విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాల అభివృద్ధి, సమాజ భాగస్వామ్యంలో విశిష్ట కృషి చేసిన కోదాడ పీఎం శ్రీ జెడ్పీ హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ సలీం షరీఫ్‌కు రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ పురస్కారం లభించింది. 1996 నవంబర్ 27న ప్రభుత్వ సేవలో చేరిన సలీం షరీఫ్ ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా, ఎంఈఓ (ఎఫ్ఏసీ)గా వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థుల సంక్షేమంతో పాటు విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేశారు. ఆయన నాయకత్వంలో పాఠశాల పదో తరగతి ఫలితాల్లో గణనీయమైన పురోగతి సాధించింది. 2024-25లో 88 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో 100 శాతం ఫలితాలు సాధించారు. ఏడుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించగా, 571 మార్కులతో ఒక విద్యార్థి జిల్లాలోని జెడ్పీ పాఠశాలల్లో టాపర్‌గా నిలిచాడు. 2025--26 విద్యా సంవత్సరంలో పాఠశాల 99 శాతం పదో తరగతి ఫలితాలను నమోదు చేయగా, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో మరోసారి 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. 15 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించగా, 572 మార్కులతో ఒక విద్యార్థి కోదాడ డివిజన్ టాపర్‌గా నిలిచాడు. పోటీ పరీక్షల్లోనూ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 2025లో ముగ్గురు, 2026లో నలుగురు విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ లకు ఎంపికయ్యారు. 2025లో ఒక విద్యార్థి, 2026లో ముగ్గురు విద్యార్థులు ఐఐఐటీ బాసరలో సీట్లు సాధించారు. బడిబాట, చదువుల పండుగ, ఇంటింటి ప్రచారం వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఫలితంగా ప్రతి సంవత్సరం కనీసం 155 మంది కొత్త విద్యార్థులు పాఠశాలలో చేరే స్థాయికి తీసుకురావడంతో పాటు డ్రాప్‌అవుట్ల నివారణకు చర్యలు చేపట్టారు. తక్కువ ఖర్చుతో కూడిన బోధనా పద్ధతులు, ఆడియో--విజువల్ అభ్యసనం, ప్రత్యేక సహాయక బోధనతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సహపాఠ్య కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దాతలు, పూర్వ విద్యార్థులు, స్థానికుల సహకారాన్ని సమీకరించి పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేశారు. సలీం షరీఫ్ సేవలకు గతంలోనూ అనేక పురస్కారాలు లభించాయి. 2002లో మండల ఉత్తమ ఉపాధ్యాయుడు, 2007లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు, 2017, 2023లో ఉత్తమ ఎంఈఓ పురస్కారాలు అందుకున్నారు. 2025లో ఆయన పనిచేస్తున్న పాఠశాలకు జిల్లా ఉత్తమ పాఠశాల పురస్కారం లభించింది.

# అంతర్జాతీయ భూవిజ్ఞాన ఒలింపియాడ్‌లో భారత విద్యార్థుల ఘన విజయం

- 19వ అంతర్జాతీయ భూవిజ్ఞాన ఒలింపియాడ్‌లో 9 పతకాలతో చరిత్ర సృష్టించిన భారత్
- 4 స్వర్ణ, 3 రజత, 2 కాంస్య పతకాలు సాధించిన భారత జట్టు
- విజేత విద్యార్థులను సత్కరించిన కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్
- శాస్త్ర రంగంలో యువత ప్రతిభ దేశానికి గర్వకారణమన్న మంత్రి




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 :**

19వ అంతర్జాతీయ భూవిజ్ఞాన ఒలింపియాడ్ (ఐఈఎస్‌ఓ)--2026లో భారత విద్యార్థులు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. ఇటలీలోని ట్యూరిన్ నగరంలో నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో భారత జట్టు మొత్తం 9 పతకాలను సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచింది. అంతర్జాతీయ భూవిజ్ఞాన ఒలింపియాడ్ చరిత్రలో భారత్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. యువ శాస్త్రవేత్తల ప్రతిభను ప్రపంచ వేదికపై చాటిన ఈ విజయం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ఈ పోటీల్లో భారత జట్టు 4 స్వర్ణ పతకాలు, 3 రజత పతకాలు, 2 కాంస్య పతకాలు సాధించింది. భూవిజ్ఞానం, భూగర్భ నిర్మాణాలు, వాతావరణ శాస్త్రం, పర్యావరణ అధ్యయనాలు వంటి విభాగాల్లో విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచారు. ప్రపంచంలోని పలు దేశాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థులతో పోటీపడి భారత జట్టు ఈ ఘన విజయాన్ని అందుకోవడం విశేషంగా నిలిచింది.

భారత జట్టు సభ్యులను కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ న్యూఢిల్లీలోని పృథ్వీ భవన్‌లో ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన ఆయన, వారి కృషి, అంకిత భావం, పట్టుదలను అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గుర్తింపు తీసుకొచ్చినందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, శిక్షక బృందానికి అభినందనలు తెలిపారు. భారత యువతలో అపారమైన శాస్త్రీయ ప్రతిభ ఉందని, సరైన మార్గదర్శకత్వం లభిస్తే ప్రపంచ వేదికలపై మరిన్ని విజయాలు సాధించగలరని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. భూవిజ్ఞానం వంటి కీలక రంగాల్లో యువత ఆసక్తి పెరగడం దేశ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా ఎదగడానికి ఇటువంటి విజయాలు బలమైన పునాది వేస్తాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కూడా తమ అనుభవాలను పంచుకుంటూ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడం జీవితంలో మరిచిపోలేని అనుభూతిగా పేర్కొన్నారు.

దేశం తరఫున పోటీపడి పతకా లు సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తమ విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శిక్షకుల ప్రోత్సాహమే కారణమని చెప్పారు. భవిష్యత్తులో శాస్త్ర పరిశోధనల రంగంలో సేవలందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అంతర్జాతీయ భూవిజ్ఞాన ఒలింపియాడ్‌లో భారత్ సాధించిన ఈ చారిత్రాత్మక ఫలితం దేశ విద్యా, శాస్త్ర రంగాలకు కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. ప్రపంచ స్థాయిలో భారత విద్యార్థుల ప్రతిభను మరోసారి చాటిన ఈ విజయం, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవనుంది.

# ముంబై విమానాశ్రయంలో బంగారం స్మగ్లింగ్ యత్నం భగ్నం

- సీఐఎస్ఎఫ్ అప్రమత్తతతో 430 గ్రాముల బంగారం స్వాధీనం
- జీన్స్ ప్యాంటు దిగువ భాగంలో పేస్ట్ రూపంలో బంగారం దాచిన ప్రయాణికుడు
- దుబాయ్ నుంచి వచ్చిన వ్యక్తి జోధ్‌పూర్‌కు వెళ్లే ప్రయత్నం
- స్వాధీనం చేసుకున్న బంగారం విలువ రూ.60.91 లక్షలు



**ముంబై, సెప్టెంబర్ 4 :**

ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ బంగారం స్మగ్లింగ్ యత్నాన్ని కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) అధికారులు భగ్నం చేశారు. భద్రతా తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన ఓ ప్రయాణికుడిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, అతడు పేస్ట్ రూపంలో బంగారాన్ని తన దుస్తుల్లో అత్యంత చాకచక్యంగా దాచినట్లు గుర్తించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో స్మగ్లింగ్ ప్రయత్నం విఫలమైంది. సెప్టెంబర్ 2న ముంబై నుంచి జోధ్‌పూర్‌కు దేశీయ విమానంలో ప్రయాణించేందుకు వచ్చిన వ్యక్తిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది సాధారణ భద్రతా తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈ సమయంలో అతడి కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో మరింత లోతుగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో జీన్స్ ప్యాంటు రెండు కాళ్ల దిగువ భాగాల్లో ప్రత్యేకంగా కుట్టిన చోట్ల బంగారాన్ని పేస్ట్ రూపంలో దాచినట్లు బయటపడింది. అధికారులు స్వాధీనం చేసుకున్న బంగారం మొత్తం 430 గ్రాముల బరువు ఉన్నట్లు గుర్తించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరల ప్రకారం దీని విలువ సుమారు రూ.60,91,466గా అంచనా వేశారు. బంగారాన్ని గుర్తించకుండా తరలించేందుకు నిందితుడు అత్యంత పద్ధతిగా దాచినప్పటికీ, సీఐఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తత కారణంగా అది బయటపడింది. విచారణలో ఆ ప్రయాణికుడు అదే రోజు దుబాయ్ నుంచి ముంబైకి చేరుకున్నట్లు అధికారులు గుర్తించారు. విదేశాల నుంచి తీసుకొచ్చిన బంగారాన్ని దేశీయ విమాన ప్రయాణం ద్వారా మరొక ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేసినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి మరిన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. స్మగ్లింగ్‌కు పాల్పడిన ప్రయాణికుడిని, స్వాధీనం చేసుకున్న బంగారాన్ని తదుపరి విచారణ మరియు చట్టపరమైన చర్యల కోసం కస్టమ్స్ అధికారులకు అప్పగించారు. బంగారం మూలాలు, దీనికి సంబంధించి మరెవరైనా ఉన్నారా అనే అంశాలపై కస్టమ్స్ శాఖ దర్యాప్తు చేపట్టింది. అవసరమైతే అంతర్జాతీయ స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లతో ఉన్న సంబంధాలను కూడా పరిశీలించనున్నారు. విమానాశ్రయాల్లో భద్రతా తనిఖీలను మరింత కట్టుదిట్టం చేసిన నేపథ్యంలో స్మగ్లర్లు కొత్త పద్ధతులను అనుసరిస్తున్నప్పటికీ, భద్రతా బలగాల అప్రమత్తత కారణంగా ఇలాంటి ప్రయత్నాలు తరచూ విఫలమవుతున్నాయి. ముంబై విమానాశ్రయంలో జరిగిన ఈ ఘటన కూడా సీఐఎస్ఎఫ్ సిబ్బంది నిబద్ధత, అప్రమత్తతకు నిదర్శనంగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులే జాతి భవిష్యత్తుకు శిల్పులు

- సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
- విద్యతో పాటు విలువలను అందించే గురువులు
- డిజిటల్ యుగంలో మరింత పెరిగిన ఉపాధ్యాయుల బాధ్యత
- సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న విద్యాబోధకులు

**డెస్క్, సెప్టెంబర్ 4 :**

భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఉపాధ్యాయ వృత్తికి ఆయన ఇచ్చిన గౌరవం, విద్యారంగానికి చేసిన సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఒక జాతి భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందనే భావనకు ప్రతిరూపాలుగా ఉపాధ్యాయులు నిలుస్తారు. అందుకే సమాజంలో వారికి ప్రత్యేక స్థానం ఉంది. విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత ప్రభావం చూపే వ్యక్తి ఉపాధ్యాయుడే. ఒక విద్యార్థి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో, అతనిలోని ప్రతిభను వెలికితీయడంలో, జీవిత లక్ష్యాలను నిర్దేశించడంలో గురువు పాత్ర ఎంతో కీలకం. పుస్తకాల్లో ఉన్న పాఠాలను బోధించడం మాత్రమే కాకుండా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో కూడా ఉపాధ్యాయులే నేర్పిస్తారు. క్రమశిక్షణ, బాధ్యత, నైతిక విలువలు, సమాజ పట్ల కర్తవ్యబోధ వంటి అంశాలు విద్యార్థుల్లో పెంపొందేందుకు గురువులు నిరంతరం కృషి చేస్తుంటారు.



భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం కల్పించారు. "గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః" అనే శ్లోకం గురువు ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ప్రాచీన గురుకుల వ్యవస్థ నుంచి ఆధునిక విద్యా వ్యవస్థ వరకు గురువు స్థానం ఎన్నడూ తగ్గలేదు. కాలం మారినా, బోధనా పద్ధతులు మారినా, విద్యార్థులకు మార్గదర్శకుడిగా ఉపాధ్యాయుడి పాత్ర యథాతథంగా కొనసాగుతోంది. జ్ఞానాన్ని పంచడం ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి గురువులకు మాత్రమే ఉంది. ప్రస్తుతం సాంకేతికత విపరీతంగా అభివృద్ధి చెందుతున్న కాలంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత పెరిగింది. ఒకప్పుడు పాఠ్యపుస్తకాలు, బ్లాక్‌బోర్డులు మాత్రమే బోధనకు ప్రధాన సాధనాలుగా ఉండేవి. ఇప్పుడు డిజిటల్ తరగతులు, ఆన్‌లైన్ బోధన, కృత్రిమ మేధస్సు ఆధారిత విద్యా విధానాలు అందుబాటులోకి వచ్చాయి. అయినప్పటికీ సాంకేతికత ఉపాధ్యాయుడికి ప్రత్యామ్నాయం కాలేదు. సమాచారాన్ని అందించడం ఒక విషయం అయితే, దానిని అర్థం చేసుకునే సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం మరో విషయం. ఈ రెండో బాధ్యతను సమర్థంగా నిర్వర్తించేది ఉపాధ్యాయుడే.

కరోనా మహమ్మారి సమయంలో ఉపాధ్యాయుల ప్రాముఖ్యత మరింత స్పష్టమైంది. పాఠశాలలు మూతపడిన సమయంలో ఆన్‌లైన్ తరగతుల ద్వారా విద్యార్థులకు విద్య అందించేందుకు వారు విశేషంగా శ్రమించారు. సాంకేతిక సమస్యలు, మౌలిక వసతుల కొరత, ఇంటర్నెట్ ఇబ్బందులు వంటి ఎన్నో సవాళ్లు ఎదురైనా విద్యా ప్రక్రియ ఆగిపోకుండా చూసారు. విద్యార్థులతో నిరంతర సంబంధాన్ని కొనసాగిస్తూ వారి చదువులకు భంగం కలగకుండా కృషి చేశారు. ఈ కాలంలో ఉపాధ్యాయుల అంకితభావం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరింత ప్రశంసనీయమైనవి. అనేక గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పరిమితంగా ఉన్నప్పటికీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు గురువులు కష్టపడుతున్నారు. కొన్నిచోట్ల విద్యార్థులను పాఠశాలకు రప్పించడం నుంచి వారి చదువుల పురోగతిని పర్యవేక్షించడం వరకు అనేక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.



# ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్రకు ఘన నివాళులు

- 27వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు
- ఉమేశ్‌చంద్ర సేవలు పోలీసులకు స్ఫూర్తిదాయకం: సజ్జనర్
- కర్తవ్యనిష్ఠ, ధైర్యసాహసాలను స్మరించిన అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 4 :**

దివంగత ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర 27వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్ఆర్ నగర్‌లోని ఉమేశ్‌చంద్ర విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ పాల్గొని పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ పోలీసు శాఖలో ఆయనకు ఉన్న ప్రత్యేక స్థానాన్ని గుర్తు చేశారు. ఉమేశ్‌చంద్ర తన విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు, నిబద్ధత ఇప్పటికీ పోలీసు అధికారులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని సజ్జనర్ పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. కఠిన పరిస్థితుల్లో కూడా వెనుకడుగు వేయకుండా విధులను నిర్వహించిన ఆయన జీవితం యువ పోలీసు అధికారులకు మార్గదర్శకమని తెలిపారు. పోలీసు వృత్తిలో కర్తవ్యనిష్ఠ, నిజాయితీ, అంకితభావం ఎంత ముఖ్యమో ఉమేశ్‌చంద్ర తన సేవల ద్వారా చాటిచెప్పారని అధికారులు పేర్కొన్నారు. ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన ఆయన సేవలను స్మరించుకోవడం ప్రతి పోలీసు అధికారికి బాధ్యత అని అన్నారు. ఆయన చూపిన మార్గంలోనే పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉమేశ్‌చంద్ర సేవలు కేవలం పోలీసు శాఖకే కాకుండా సమాజానికి కూడా స్ఫూర్తిదాయకమని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన పోషించిన పాత్ర విశిష్టమని కొనియాడారు. ప్రజల విశ్వాసాన్ని పొందిన అరుదైన అధికారుల్లో ఆయన ఒకరని గుర్తుచేశారు. వర్ధంతి కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని ఉమేశ్‌చంద్ర విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. పోలీసు శాఖ అభివృద్ధికి, ప్రజల భద్రతకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఉమేశ్‌చంద్ర వంటి అధికారులు పోలీసు వ్యవస్థకు గర్వకారణమని సజ్జనర్ పేర్కొన్నారు. ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన ఆయన జీవితం, సేవలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. భవిష్యత్ తరాల పోలీసు అధికారులు కూడా ఆయన ఆదర్శాలను అనుసరించాలని సూచించారు.

# 22ఏ భూముల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు

- కౌటాలలో బీఆర్ఎస్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి
- రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్
- రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 4 :**



రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితా పేరుతో రైతుల భూములను బందీ చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలోని కౌటాలలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రైతుల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కులను కాపాడేందుకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాగజ్‌నగర్ నియోజకవర్గంలో 42,867 ఎకరాల భూములను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీశ్ రావు ఆరోపించారు. కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు, కాగజ్‌నగర్, సిర్పూర్, పెంచికల్‌పేట్, దహేగాం మండలాల్లో పెద్ద ఎత్తున భూములు నిషేధిత జాబితాలో చేరాయని పేర్కొన్నారు. దీనివల్ల రైతులు తమ భూములను విక్రయించలేక, రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భూములు 22ఏ జాబితాలో చేరడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని, రైతుల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారుతోందని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం భూములు అమ్ముకోవాలనుకున్నా రిజిస్ట్రేషన్లు జరగడం లేదని, రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులను కబ్జాదారులుగా చిత్రీకరించడం సరికాదని, ప్రభుత్వం వారిని అవమానించవద్దని సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పించిందని హరీశ్ రావు గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చడం ద్వారా వారి హక్కులను హరించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రైతుల భూములపై అనిశ్చితి తొలగించేలా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. 22ఏ జాబితా అంశంపై ప్రభుత్వం, సంబంధిత మంత్రులు విభిన్న ప్రకటనలు చేస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని పేర్కొంటూ, దీనిపై ప్రభుత్వం పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా మానవతా దృక్పథంతో చూడాలని సూచించారు. రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి వారికి న్యాయం చేయాలని హరీశ్ రావు ప్రభుత్వాన్ని కోరారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు బీఆర్ఎస్ రైతుల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రైతుల జీవనాధారమైన భూముల విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని స్పష్టత ఇవ్వాలని, రైతుల ఆందోళనలను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛ ఆటో కార్మికుల ఉపాధికి భంగం కలిగించొద్దు

## కార్మికులతో సమావేశమైన కల్వకుంట్ల కవిత

### చెత్త సేకరణ వ్యవస్థలో మార్పులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కవిత

### కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తామని హెచ్చరిక

**హైదరాబాద్, సెప్టెంబర్ 4 :** **బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో స్వచ్ఛ ఆటో కార్మికులతో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్మికులు తమ ఉపాధికి సంబంధించి ఎదురవుతున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. చెత్త సేకరణ వ్యవస్థలో ప్రతిపాదిత మార్పుల వల్ల వేలాది మంది కార్మికుల జీవనోపాధి దెబ్బతింటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కవిత, నగరంలో స్వయం ఉపాధి ద్వారా జీవనం సాగిస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికుల ప్రయోజనాలను ప్రభుత్వం కాపాడాలని డిమాండ్ చేశారు.**




ఇంటింటికీ చెత్త సేకరిస్తూ నగర పరిశుభ్రతకు తోడ్పడుతున్న కార్మికుల ఉపాధికి భంగం కలిగించే నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల వేలాది కుటుంబాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుతం చెత్త సేకరణ సేవల ద్వారా ఉపాధి పొందుతున్న కార్మికులను ప్రైవేట్ సంస్థల ఆధీనంలో పనిచేసే ఉద్యోగులుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని కవిత పేర్కొన్నారు. స్వయం ఉపాధితో గౌరవప్రదంగా జీవిస్తున్న కార్మికుల ఆర్థిక భద్రతకు భంగం కలగకుండా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. కార్మికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. చెత్త సేకరణకు సంబంధించిన చార్జీలను ఆస్తి పన్నుతో అనుసంధానం చేసే ప్రతిపాదనలపై కూడా కవిత ప్రశ్నలు లేవనెత్తారు. ఈ విధానం అమలైతే ప్రస్తుత వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. నగర పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమం, ఉపాధి భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛ ఆటో కార్మికులు నగర పరిశుభ్రతకు విశేష సేవలు అందిస్తున్నారని కవిత కొనియాడారు. వారికి తగిన భద్రతా చర్యలు, బీమా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. డంపింగ్ యార్డుల వద్ద కనీస మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని, కార్మికుల పనివాతావరణాన్ని మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు.

స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన ప్రకటన చేయాలని కవిత డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు, ఉపాధి పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్మికులకు అన్యాయం జరిగితే ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## డ్రగ్స్ టెస్టులో పాజిటివ్.. ఎయిర్ ఇండియా పైలట్ తొలగింపు

### మాదకద్రవ్యాల పరీక్షలో పాజిటివ్‌గా తేలిన పైలట్-ఇన్-కమాండ్

### ఫుకెట్-ఢిల్లీ విమాన ఘటన తర్వాత వెలుగులోకి వచ్చిన విషయం

### భద్రతా నిబంధనల ఉల్లంఘనపై 'జీరో టాలరెన్స్' ప్రకటించిన ఎయిర్ ఇండియా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 :** విమాన ప్రయాణికుల భద్రతను ప్రమాదంలోకి నెట్టేలా వ్యవహరించిన ఓ పైలట్‌పై ఎయిర్ ఇండియా కఠిన చర్యలు తీసుకుంది. మాదకద్రవ్యాల పరీక్షలో పాజిటివ్‌గా తేలిన పైలట్-ఇన్-కమాండ్ (పీఐసీ)ను తక్షణమే విధుల నుంచి తొలగించినట్లు సంస్థ ప్రకటించింది. ఫుకెట్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానంలో చోటుచేసుకున్న ప్రమాదకర ఘటన అనంతరం నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఈ విషయం బయటపడింది. ఈ పరిణామం దేశీయ విమానయాన రంగంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎయిర్ ఇండియా ప్రతినిధి విడుదల చేసిన ప్రకటనలో భద్రతా నిబంధనల విషయంలో సంస్థ ఎలాంటి రాజీకి సిద్ధంగా లేదని స్పష్టం చేశారు. విమాన సిబ్బంది ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాలు, నియంత్రణ నిబంధనల విషయంలో 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ టెస్టులో పాజిటివ్‌గా తేలిన వెంటనే సంబంధిత పైలట్ సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు. ప్రయాణికుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని సంస్థ స్పష్టం చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) తన ప్రాథమిక దర్యాప్తు నివేదికలో వెల్లడించింది. మాదకద్రవ్యాల ప్రభావంలో ఉన్న వ్యక్తి విమానం నడపడం అత్యంత ప్రమాదకరమని పేర్కొంటూ, ఈ అంశంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తక్షణ

→



## ఆర్మీ-వాయుసేన ఉన్నతాధికారుల భేటీ

### ఉమ్మడి కార్యాచరణ సామర్థ్యాల పెంపుపై చర్చ

### సంయుక్త ప్రణాళికలు, యుద్ధ సన్నద్ధతపై సమీక్ష

### ప్రతి సవాలును ఎదుర్కొనేందుకు సిద్ధమని స్పష్టం

**చండీమందిర్, సెప్టెంబర్ 4 :** భారత వాయుసేన చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ చండీమందిర్ మిలిటరీ స్టేషన్‌ను సందర్శించి పశ్చిమ కమాండ్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ పుష్పేంద్ర సింగ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పశ్చిమ కమాండ్‌కు చెందిన సీనియర్ సైనికాధికారులతో కలిసి భద్రతా పరిస్థితులు, కార్యాచరణ సామర్థ్యాలు, ఉమ్మడి సన్నద్ధతకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. దేశ రక్షణలో సైన్యం, వాయుసేనల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఇరు వర్గాలు నొక్కి చెప్పాయి. ఈ సమావేశంలో ప్రధానంగా కార్యాచరణ సన్నద్ధతను పెంపొందించడం, సంయుక్త ప్రణాళికలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, రెండు దళాల మధ్య సమన్వయాన్ని విస్తరించడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు సంయుక్త వ్యూహాలు, వేగవంతమైన స్పందన వ్యవస్థలను మరింత పటిష్ఠం చేయాలని నిర్ణయించారు. దేశ భద్రతకు సంబంధించి ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు దళాలు సిద్ధంగా ఉండాలని సూచించారు. పశ్చిమ కమాండ్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వాయుసేన సిబ్బందితో కూడా ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సైన్యం--వాయుసేనల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంలో వారు పోషిస్తున్న పాత్రను ఆయన అభినందించారు. దేశ రక్షణలో ప్రతి సైనికుడు, ప్రతి వైమానిక యోధుడు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి కార్యాచరణ సామర్థ్యాల అభివృద్ధి ద్వారా దళాల ప్రతిస్పందన వేగం, సమర్థత మరింత పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఆధునిక యుద్ధ పరిస్థితుల్లో వివిధ దళాల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, అందుకు అనుగుణంగా శిక్షణ, ప్రణాళికలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సాంకేతికత, సమాచార వ్యవస్థల వినియోగంలోనూ పరస్పర సహకారాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. దేశ రక్షణకు సంబంధించిన ప్రతి మిషన్‌ను ఒకే లక్ష్యంతో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పాన్ని ఈ సమావేశం ప్రతిబింబించిందని అధికారులు పేర్కొన్నారు. ఉమ్మడి సంకల్పం, పరస్పర విశ్వాసం, సమర్థవంతమైన ప్రణాళికల ద్వారానే అత్యున్నత స్థాయి భద్రతను సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. సైన్యం, వాయుసేనల మధ్య ఉన్న బలమైన అనుబంధం దేశ భద్రతకు మరింత బలాన్ని చేకూరుస్తుందని చెప్పారు. భారత సాయుధ దళాలు ప్రతి సవాలును ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటంలో దళాలు అప్రమత్తంగా పనిచేస్తూనే ఉంటాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఉమ్మడి కార్యాచరణ, సమన్వయంతో దేశ రక్షణ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వర్తించేందుకు కట్టుబడి ఉన్నామని వెల్లడించారు.



## సముద్రంలో రష్యన్ ప్రాణాలు కాపాడిన భారత తీర రక్షక దళం

### ప్రమాదవశాత్తు రసాయనం తాగి అస్వస్థతకు గురైన నావికుడు

### వెంటనే స్పందించిన భారత తీరరక్షక దళం

### ప్రస్తుతం కోలుకుంటున్న బాధితుడు

**కొచ్చి, సెప్టెంబర్ 4 :** సముద్రంలో అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే భారత తీరరక్షక దళం మరోసారి మానవతా సేవలను చాటుకుంది. సెప్టెంబర్ 4న అందిన అత్యవసర సమాచారానికి స్పందించిన తీరరక్షక దళం, మినికాయ్ దీవి సమీపంలో ప్రయాణిస్తున్న ఓ సరకు నౌకలోని రష్యన్ నావికుడికి అత్యవసర వైద్య సహాయం అందించింది. తక్షణ చర్యలతో అతని ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించింది. హాంకాంగ్‌లో నమోదైన 'ఎంవీ ఏఏఐ ప్రెల్యూడ్' అనే వాణిజ్య నౌకలో పనిచేస్తున్న రష్యన్ సిబ్బంది సభ్యుడు ప్రమాదవశాత్తు డ్రెయిన్ పైపులను శుభ్రం చేసే రసాయన పదార్థాన్ని తీసుకోవడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గొంతులో తీవ్రమైన నొప్పి, రక్తస్రావం వంటి సమస్యలు తలెత్తడంతో నౌక యాజమాన్యం అత్యవసర సహాయం కోసం సంకేతాలు పంపింది. పరిస్థితి విషమించవచ్చనే అంచనాతో వెంటనే సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి.

## బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్‌తో కేంద్ర మంత్రి భేటీ

### భారత్--బెల్జియం పౌర విమానయాన సహకారంపై చర్చ

### ప్రత్యక్ష విమాన సర్వీసులు, ఫార్మా కార్గో రవాణాపై దృష్టి

**బ్రస్సెల్స్, సెప్టెంబర్ 4 :** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్‌మోహన్ నాయుడు బెల్జియం ప్రధానమంత్రి బార్ట్ డి వెవర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భారత్-బెల్జియం మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ముఖ్యంగా పౌర విమానయాన రంగంలో సహకారాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలకు అనుగుణంగా విమానయాన రంగంలో కొత్త అవకాశాలను పరిశీలించారు. భారత్-బెల్జియం మధ్య ప్రత్యక్ష విమాన అనుసంధానాన్ని మరింత విస్తరించాల్సిన అవసరంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రయాణికుల రాకపోకలతో పాటు వ్యాపార, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని విమాన సదుపాయాలు కల్పించే అంశాలను పరిశీలించారు. రెండు దేశాల మధ్య అనుసంధానం పెరగడం వల్ల పర్యాటకం, వాణిజ్యం, పెట్టుబడులకు మరింత ఊతం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. అధిక విలువ కలిగిన ఔషధ ఉత్పత్తుల రవాణాకు అవసరమైన వైమానిక కార్గో సేవల అభివృద్ధిపై కూడా చర్చ జరిగింది.



## రైతుల జీవనాడి కృష్ణమ్మకు సీఎం డీకే శివకుమార్ ప్రత్యేక పూజలు

### బాగలకోటెలోని సంగమేశ్వర ఆలయాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి

**బాగలకోటె, సెప్టెంబర్ 4 :** కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బాగలకోటె జిల్లాలోని పవిత్ర కూడల సంగమాన్ని సందర్శించి ప్రసిద్ధ సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, రైతుల సంక్షేమం కోసం ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి ముఖ్యమంత్రికి ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ముఖ్యమంత్రి కృష్ణా నదికి ప్రత్యేకంగా నివాళులర్పించారు. రైతుల జీవనాడిగా నిలిచిన కృష్ణమ్మ ఆశీస్సులు రాష్ట్రంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. వ్యవసాయం, గ్రామీణ జీవన విధానం, కోట్లాది ప్రజల జీవనాధారంతో కృష్ణా నది విడదీయరాని అనుబంధం కలిగి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రంలోని రైతులు సంతోషంగా ఉండాలంటే నీటి వనరుల పరిరక్షణ అత్యంత అవసరమని సీఎం అన్నారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రైతుల అభ్యున్నతి కోసం చేపడుతున్న కార్యక్రమాలు మరింత ఫలితాలను ఇవ్వాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆయన ప్రార్థించారు.





## విజయ్ తొలి విదేశీ పర్యటనకు సన్నాహాలు

### బ్రిటన్‌లో పెట్టుబడుల వేటకు సీఎం విజయ్

### సెప్టెంబర్ 10 నుంచి 16 వరకు లండన్ పర్యటన

### పారిశ్రామికవేత్తలతో కీలక భేటీలు

### వ్యక్తిగత పర్యటనపై ఊహాగానాలు

**చెన్నై, సెప్టెంబర్ 4 :** తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సీఎం విజయ్ తన తొలి అధికారిక విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. రాష్ట్రానికి భారీ స్థాయిలో పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ నెల 10 నుంచి 16 వరకు బ్రిటన్‌లో పర్యటించనున్నారు. లండన్‌లో జరిగే అంతర్జాతీయ వ్యాపార, పారిశ్రామిక సదస్సుల్లో పాల్గొని ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కొత్త అవకాశాలు సృష్టించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వం పేర్కొంటోంది. తమిళనాడులో పరిశ్రమల విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో విజయ్ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఆటోమొబైల్, సమాచార సాంకేతిక, హరిత ఇంధన, తయారీ రంగాలకు చెందిన అంతర్జాతీయ సంస్థలతో చర్చలు జరిపి కొత్త పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకునే ప్రయత్నాలు జరగనున్నాయి. రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడిదారుల ముందు

←




## పంజాబ్ యూనివర్సిటీలో అధునాతన పరిశోధన కేంద్రాల ప్రారంభం

### చండీగఢ్‌లో పర్యటించిన ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్

**చండీగఢ్, సెప్టెంబర్ 4 :** భారత ఉపరాష్ట్రపతి, పంజాబ్ యూనివర్సిటీ ఎక్స్‌అఫీషియో చాన్స్‌లర్ సి.పి. రాధాకృష్ణన్ గురువారం పంజాబ్ యూనివర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన పలు అత్యాధునిక పరిశోధన, సాంకేతిక వేదికలను ఆయన ప్రారంభించారు. విద్య, పరిశోధన, ఆవిష్కరణల అభివృద్ధికి ఈ కేంద్రాలు కీలకంగా దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి ముందుగా సోఫిస్టికేటెడ్ అనలిటికల్ ఇన్‌స్ట్రుమెంట్ ఫెసిలిటీ/సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ల్యాబొరేటరీస్ పరిధిలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా శాస్త్రీయ పరిశోధనలకు అవసరమైన ఆధునిక పరికరాలు, విశ్లేషణ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. విద్యార్థులు, పరిశోధకులు అత్యాధునిక సాంకేతిక వనరులను వినియోగించుకునే అవకాశం లభించనుంది. అనంతరం పంజాబ్ యూనివర్సిటీ టెక్ ఇన్నోవేషన్ ఫోరం (పీయూ-టీఐఎఫ్)ను ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. సాంకేతిక ఆవిష్కరణలు, పరిశోధన ఆధారిత స్టార్టప్‌లు, నూతన ఆలోచనలకు ప్రోత్సాహం అందించడమే ఈ వేదిక ప్రధాన లక్ష్యంగా ఏర్పాటైంది. విద్యార్థులు, పరిశోధకులు, పరిశ్రమల మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు ఇది దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ దగా పాలనకు నిరసనగా వంటావార్పు

- షేక్‌పేట్‌లో బీఆర్ఎస్ ఆందోళన కార్యక్రమం
- మహిళలు, వృద్ధులు, వికలాంగులకు బాకీ కార్డుల పంపిణీ
- హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని విమర్శలు
- సెప్టెంబర్ 8 వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 4 :**
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్‌లో వంటావార్పు, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనలు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకురాలు మాగంటి సునీత గోపీనాథ్ నేతృత్వం వహించారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసగిస్తోందని ఆరోపిస్తూ పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా మహిళలు, వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ లబ్ధిదారులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల వివరాలను తెలియజేస్తూ ప్రత్యేకంగా రూపొందించిన బాకీ కార్డులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ వర్గాలకు అందాల్సిన ప్రయోజనాలు అందలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, వందలాది హామీలతో ప్రజల ముందుకు వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లోనే వాటిని అమలు చేస్తామని ప్రకటించిందని బీఆర్ఎస్ నాయకులు గుర్తు చేశారు. అయితే 1000 రోజులు పూర్తయినా కీలక హామీల అమలులో పురోగతి కనిపించలేదని విమర్శించారు. ప్రజల విశ్వాసాన్ని పొందిన తర్వాత హామీలను విస్మరించడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. మహిళలకు ఆర్థిక సహాయం, వృద్ధులకు సంక్షేమ పథకాలు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని ఆందోళనకారులు పేర్కొన్నారు. పలు సంక్షేమ కార్యక్రమాల అమలులో జాప్యం కారణంగా లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

# మహబూబ్‌నగర్ అభివృద్ధి ప్రాజెక్టులపై కలెక్టర్ సమీక్ష

- భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశం
- బ్రహ్మోస్ సహా కీలక ప్రాజెక్టుల పురోగతిపై చర్చ
- పరిహారం, సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచన



**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 4 :**
మహబూబ్‌నగర్ జిల్లాలో అమలవుతున్న పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం మరియు పునరుద్ధరణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సమీక్షించారు. భారత్‌మాల ప్రాజెక్టు, జాతీయ రహదారులు, రైల్వే లైన్ డబ్లింగ్, బ్రహ్మోస్ ప్రాజెక్టు, కురుమూర్తి దేవాలయ అభివృద్ధి, ఎంజీకేఎల్ఐ, లక్ష్మీదేవిపల్లి, అజిలాపూర్ ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. భూ యజమానులకు చెల్లించాల్సిన పరిహారాన్ని నిర్ణీత గడువుల్లో అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శక విధానంలో భూసేకరణ పూర్తి చేయడం ద్వారా ప్రాజెక్టుల అమలుకు మార్గం సుగమం చేయాలని చెప్పారు. సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భారత్‌మాల, జాతీయ రహదారుల ప్రాజెక్టులు జిల్లాలో రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచనున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైల్వే లైన్ డబ్లింగ్ పనులు పూర్తయితే రవాణా సామర్థ్యం పెరిగి ప్రజలకు, వ్యాపార రంగానికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూముల సేకరణలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న బ్రహ్మోస్ ప్రాజెక్టుతో పాటు కురుమూర్తి దేవాలయ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపైనా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే ఎంజీకేఎల్ఐ, లక్ష్మీదేవిపల్లి, అజిలాపూర్ ఎత్తిపోతల పథకాల అమలు ద్వారా వ్యవసాయ రంగానికి గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. సర్వేలు, సాంకేతిక ప్రక్రియలు, పరిపాలనా అనుమతులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# మహిళల హామీల అమలు కోసం బీఆర్ఎస్ మహిళల పోరుబాట

**కొత్తపేటలో భారీ నిరసన ర్యాలీ నిర్వహణ**



**హైదరాబాద్, సెప్టెంబర్ 4 :**
బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలు కోసం కొత్తపేట డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మహిళల హక్కులు, సంక్షేమ పథకాల అమలును డిమాండ్ చేస్తూ జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా నినాదాలు చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఓమిని హాస్పిటల్ నుంచి జైన్ మందిర్ వరకు నిర్వహించిన ర్యాలీలో బీఆర్ఎస్ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల సంక్షేమానికి సంబంధించిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీ సందర్భంగా మహిళలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకోసం జరుగుతున్న పోరాటం ఎంతో కీలకమైందన్నారు. ప్రజల విశ్వాసంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే కేసీఆర్ కిట్ పథకాన్ని పునరుద్ధరించాలని, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.

# రూ.82.5 కోట్ల మాదకద్రవ్యాల స్వాధీనం

**మణిపూర్, అసోంలో సంయుక్త దాడులు**

**10.891 కిలోల బ్రౌన్ షుగర్ పట్టివేత**

**14 వేల యాబా మాత్రలు స్వాధీనం**




**జిరిబామ్/శ్రీభూమి, సెప్టెంబర్ 4 :**
మణిపూర్, అసోం రాష్ట్రాల్లో భారీ మాదకద్రవ్యాల అక్రమ రవాణా గుట్టును భద్రతా దళాలు ఛేదించాయి. అసోం రైఫిల్స్, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసు బలగాలు సంయుక్తంగా నిర్వహించిన నిఘా ఆధారిత ప్రత్యేక ఆపరేషన్లలో సుమారు రూ.82.5 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ చర్యల్లో ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి విచారణ ప్రారంభించారు. ఈ విజయవంతమైన ఆపరేషన్‌తో ఈశాన్య భారతదేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు అధికారులు తెలిపారు. స్పియర్ కార్ప్స్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అసోం రైఫిల్స్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మణిపూర్‌లోని జిరిబామ్ ప్రాంతం, అసోంలోని శ్రీభూమి జిల్లాలో ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహించాయి. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేయగా భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు బయటపడ్డాయి. ఈ సందర్భంగా 10.891 కిలోల బ్రౌన్ షుగర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.80 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అదే ఆపరేషన్‌లో 14 వేల యాబా మాత్రలను కూడా భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ మాత్రల విలువ సుమారు రూ.2.5 కోట్లుగా నిర్ధారించారు. యాబా మాత్రలు ప్రధానంగా యువతను లక్ష్యంగా చేసుకుని అక్రమంగా విక్రయిస్తున్న మాదకద్రవ్యాల్లో ఒకటిగా పరిగణిస్తారు. ఈ మాత్రల రవాణా వెనుక పనిచేస్తున్న ముఠాల వివరాలను వెలికితీసేందుకు అరెస్టు చేసిన నిందితులను అధికారులు విచారిస్తున్నారు. అరెస్టు చేసిన ఆరుగురు వ్యక్తులు అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల రవాణా నెట్‌వర్క్‌తో సంబంధాలు కలిగి ఉన్నారా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల మూలాలు, గమ్యస్థానాలు, వాటి వెనుక ఉన్న ముఠాల పాత్రపై ప్రత్యేక దర్యాప్తు బృందాలు సమాచారం సేకరిస్తున్నాయి.



# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ 'వంటావార్పు' నిరసన

**కొండమల్లేపల్లిలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం**

**మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శలు**

**కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు**

**భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళా నాయకులు, కార్యకర్తలు**

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 4 :**
మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో 'వంటావార్పు' కార్యక్రమం నిర్వహించాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమం అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ దగా పాలన కొనసాగిస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వంటావార్పు నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో మహిళల సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు. ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేసిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు మహిళలకు నెలవారీ ఆర్థిక సాయం, వివిధ సంక్షేమ పథకాల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రచారం చేసిన హామీలు ఇప్పటికీ అమలులోకి రాకపోవడం వల్ల మహిళలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వం ప్రచార కార్యక్రమాలకే పరిమితమైందని విమర్శించారు. హామీల అమలులో వైఫల్యమే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీల పరిస్థితిని గుర్తు చేయడానికి బీఆర్ఎస్ పార్టీ ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతోందని నాయకులు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వం కాలం గడుపుతోందని విమర్శించారు.



# ఎలా ఉన్నావమ్మా... అక్షిత

**తల్లంపాడులో చిన్నారిని పరామర్శించిన మంత్రి పొంగులేటి**

**గాయాల నుంచి కోలుకున్న బాలికకు ఆర్థిక సాయం**

**చదువులో రాణించాలని ప్రోత్సాహం.. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**

**కూసుమంచి, సెప్టెంబర్ 4 :**
ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మూడో తరగతి విద్యార్థిని రెంటాల అక్షితను రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. గతంలో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకుని ఆమెతో ఆప్యాయంగా మాట్లాడారు. బాలిక యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ధైర్యం చెప్పిన మంత్రి, కుటుంబ సభ్యులకు కూడా భరోసా కల్పించారు. చిన్నారి ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తల్లంపాడు గ్రామానికి చెందిన అక్షిత గతంలో తన అమ్మమ్మతో కలిసి బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదానికి గురైంది. బస్సు కిటికీ వద్ద కూర్చున్న ఆమె చేతికి ఎదురుగా వచ్చిన మరో బస్సు ప్రమాదవశాత్తు తగలడంతో కుడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం గ్రామ సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్ ద్వారా తెలుసుకున్న మంత్రి పొంగులేటి వెంటనే స్పందించి, మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారు. ఆయన చొరవతో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందించడంతో బాలిక క్రమంగా కోలుకుంది. శుక్రవారం చిన్నారి ఇంటికి వెళ్లిన మంత్రి పొంగులేటి ఆమెతో కొంతసేపు మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. గాయాల నుంచి పూర్తిగా కోలుకున్న అక్షితను అభినందిస్తూ, భవిష్యత్తులో మంచి విద్యార్థినిగా ఎదగాలని ఆకాంక్షించారు. జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. చిన్నారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ప్రోత్సాహకరమైన మాటలు చెప్పారు. ఈ సందర్భంగా అక్షిత చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కుటుంబ సభ్యులకు మంత్రి సూచించారు. బాలిక భవిష్యత్తు కోసం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. విద్య ద్వారా మంచి స్థాయికి చేరుకోవచ్చని, కష్టాలను అధిగమించి లక్ష్యాలను సాధించాలని అక్షితకు సూచించారు. ఆమె ప్రతిభను మరింతగా వెలికితీయాలని తల్లిదండ్రులకు సలహా ఇచ్చారు. చిన్నారి కుటుంబానికి మంత్రి పొంగులేటి ఆర్థిక సహాయం అందజేశారు. వైద్య చికిత్స సమయంలో ఎదురైన ఇబ్బందులను తెలుసుకుని వారికి భరోసా కల్పించారు. ప్రజాప్రతినిధుల బాధ్యత ప్రజలకు అండగా నిలవడమేనని పేర్కొంటూ, అవసరమైనప్పుడు ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. బాలిక కుటుంబ సభ్యులు మంత్రి చూపిన మానవత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# రోలెక్స్‌గా సూర్య 50వ సినిమా?

చెన్నై, సెప్టెంబర్ 04 :

**తమిళ స్టార్ హీరో సూర్య వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ వాణిజ్య చిత్రాలతో పాటు కంటెంట్ ప్రధానమైన సినిమాల్లోనూ నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఇటీవల 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' వంటి చిత్రాలతో విజయాలు అందుకున్న ఆయన.. తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.**

అయితే ప్రస్తుతం సూర్య అభిమానుల దృష్టి ఆయన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన 50వ సినిమాపైనే ఉంది. ముఖ్యంగా 'విక్రమ్' చిత్రంలో సూర్య పోషించిన రోలెక్స్ పాత్రను కథానాయకుడిగా పెట్టి పూర్తిస్థాయి సినిమా తెరకెక్కుతుందనే ప్రచారం చాలాకాలంగా కొనసాగుతోంది. కమల్ హాసన్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన 'విక్రమ్'లో సూర్య కొద్దిసేపు మాత్రమే కనిపించారు. అయితే చివర్లో డ్రగ్స్ మాఫియా నాయకుడు రోలెక్స్‌గా ఆయన ఇచ్చిన ప్రవేశ సన్నివేశం సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. భయానక రూపం, తీవ్రతతో కూడిన హావభావాలు, క్రూరమైన శరీర భాషతో సూర్య ఆ పాత్రను అద్భుతంగా పండించారు. సినిమా విడుదలైన తర్వాత కూడా రోలెక్స్ పాత్రపై చర్చ కొనసాగింది. ఈ పాత్ర ఆధారంగా పూర్తిస్థాయి సినిమా రావాలని అభిమానులు అప్పటి నుంచే కోరుతున్నారు.



# అనంతిక మల్టీ ట్యాలెంట్!

హైదరాబాద్, సెప్టెంబర్ 04 :

పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నారి ఇప్పుడు టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్. సినిమాలు చేసింది తక్కువే అయినా.. తన నటన, అందం, నాట్య ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంది. ఆమె మరెవరో కాదు.. యువ నటి అనంతిక సనిల్ కుమార్. 2022లో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన అనంతిక ఇప్పటివరకు వివిధ భాషల్లో కలిపి కొన్ని సినిమాల్లో మాత్రమే నటించింది. అయినప్పటికీ తన క్యూట్ నటన, సహజమైన హావభావాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'మ్యాడ్', '8 వసంతాలు', 'రోమాంచకం' వంటి చిత్రాలతో టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అనంతిక కేవలం నటనకే పరిమితం కాలేదు. చిన్నతనం నుంచే నృత్యంపై ఆసక్తి పెంచుకున్న ఆమె కథాకళి, భరతనాట్యం, మోహినీయట్టం, కూచిపూడి వంటి సంప్రదాయ నృత్య కళల్లో శిక్షణ పొందింది. పలు వేదికలపై తన నృత్య ప్రదర్శనలతోనూ ఆకట్టుకుంది. ఇక అనంతికలో మరో ప్రత్యేక ప్రతిభ మార్షల్ ఆర్ట్స్. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించడంతో పాటు కళరిపయట్టులోనూ శిక్షణ తీసుకుంది. దీంతో సినిమా వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాల్లో అప్పుడప్పుడు మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా చీరకట్టులో మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు చేసిన అనంతిక వీడియోలు గతంలో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# దసరాకు మోక్షజ్ఞ సినిమా లాంచ్?



హైదరాబాద్, సెప్టెంబర్ 04 :

**నందమూరి నటసింహం బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ సినీ ప్రవేశం కోసం నందమూరి అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బాలకృష్ణకు ఉన్న మాస్ ఇమేజ్ నేపథ్యంలో.. ఆయన కుమారుడి తొలి సినిమా ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. మోక్షజ్ఞ సినీ ప్రవేశంపై గత కొన్నేళ్లుగా అనేక వార్తలు, ఊహాగానాలు వినిపిస్తున్నాయి.**

ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనే మోక్షజ్ఞ తొలి సినిమా ఉంటుందని గతంలో ప్రచారం జరిగింది. ఈ ప్రాజెక్ట్‌పై అప్పట్లో భారీ అంచనాలు ఏర్పడినప్పటికీ.. అనుకున్న విధంగా అది కార్యరూపం దాల్చలేదు. దీంతో మోక్షజ్ఞ తొలి సినిమా విషయంలో బాలకృష్ణ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తన కుమారుడి తొలి అడుగే బలంగా ఉండేలా కథ, దర్శకుడు, నటీనటులు, నిర్మాణ విలువలు, విడుదల ప్రణాళిక వంటి ప్రతి అంశాన్ని పక్కాగా సిద్ధం చేసిన తర్వాతే ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. రాబోయే దసరా పండుగ సందర్భంగా మోక్షజ్ఞ తొలి చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో దసరాకు సినిమా ప్రారంభమవుతుందనే వార్తను ప్రస్తుతానికి పరిశ్రమ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారంగానే చూడాల్సి ఉంటుంది.

# ఏషనాగుల రికార్డు!

హైదరాబాద్, సెప్టెంబర్ 04 :

**నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌కు ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వీరిద్దరి కలయికలో వచ్చిన 'దసరా' ఘన విజయం సాధించడంతో.. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచాయి. సినిమా విడుదలకు ముందే 'ఏషనాగుల' పాట సామాజిక మాధ్యమాల్లో దుమ్మురేపుతోంది. పాట విడుదలైనప్పటి నుంచి యూట్యూబ్‌తో పాటు ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్, ఇతర సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.**

ముఖ్యంగా పాటలోని మాస్ బీట్, నాని, కీర్తి సురేశ్ కనిపించే నృత్య దృశ్యాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. 'ఏషనాగుల'కు వస్తున్న స్పందనపై చిత్రబృందం కూడా ఆనందం వ్యక్తం చేసింది. విడుదలైన కేవలం ఐదు రోజుల్లోనే 50 మిలియన్లకు పైగా వీక్షణలు సాధించినట్లు ప్రకటించింది. ఐదు రోజుల్లోనే ఈ స్థాయి వీక్షణలను సాధించిన తొలి తెలుగు పాటగా తమ చిత్రం పాట రికార్డు సృష్టించిందని చిత్రబృందం వెల్లడించింది. తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా, విదేశాల్లోనూ ఈ పాటకు మంచి స్పందన లభిస్తున్నట్లు తెలుస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ఎక్కడ చూసినా ఈ పాటకు సంబంధించిన నృత్యాలు, చిన్న వీడియోలు, సరదా చిత్రాలు కనిపిస్తున్నాయి. పాటలోని ప్రత్యేకమైన బాణీ యువతను ముఖ్యంగా ఆకట్టుకుంటోంది. రాక్‌స్టార్ అనిరుధ్ అందించిన సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మాస్ బీట్, ఆకట్టుకునే లయతో పాట శ్రోతలను అలరిస్తోంది. నాని, కీర్తి సురేశ్ తెరపై వేసిన మాస్ నృత్యాలు పాటకు మరింత ఊపునిచ్చాయి.






# నయన్ ఫిట్‌నెస్ సీక్రెట్!

హైదరాబాద్, సెప్టెంబర్ 04 :

దాదాపు రెండు దశాబ్దాలకు పైగా సినీ పరిశ్రమలో కొనసాగుతున్నా.. నయనతార క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. వయసు పెరుగుతున్న కొద్దీ మరింత అందంగా కనిపిస్తూ, వరుస సినిమాలతో బిజీగా ఉంటున్న ఈ లేడీ సూపర్‌స్టార్‌కు భారీగా అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా ఆమె అందం, ఫిట్‌నెస్ విషయంలో చాలామందికి ఆసక్తి ఉంటుంది. అయితే నయనతార తన అందం, శరీరాకృతిని కాపాడుకోవడానికి అత్యంత కఠినమైన ఆహార నియమాలు లేదా గంటల తరబడి వ్యాయామాలపై ఆధారపడరని సమాచారం. తన బిజీ సినిమా షెడ్యూల్‌కు అనుగుణంగా కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను రోజువారీ జీవితంలో భాగంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. శరీరాకృతిని దృఢంగా ఉంచుకోవడానికి బరువులతో చేసే వ్యాయామానికి నయనతార ప్రాధాన్యత ఇస్తారట.

# అల్లరి నరేష్ మార్క్ మిస్!




హైదరాబాద్, సెప్టెంబర్ 04 :

**ఇటీవలి కాలంలో సీరియస్, కథాబలంతో కూడిన చిత్రాలు చేస్తూ వచ్చిన అల్లరి నరేష్.. చాలా రోజుల తర్వాత తనదైన వినోదాన్ని పంచేందుకు 'రంభ ఊర్వశి మేనక'తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. చంద్రమోహన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సామాజిక కల్పిత చిత్రం.. దేవకన్యలు భూమిపైకి వస్తే ఏం జరుగుతుందనే ఆసక్తికరమైన అంశంతో రూపొందింది. మరి ఈ సినిమా ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుందో చూద్దాం.**

కథ: మంతెన సూర్యనారాయణ అలియాస్ సూరి (అల్లరి నరేష్)కు జీవితంపై పెద్దగా బాధ్యత ఉండదు. చిన్నప్పటి నుంచి తన కుటుంబ పెద్దలు చెప్పిన ఓ మాయా పుస్తకం ఆధారంగా రంభ, ఊర్వశి, మేనకలను భూమిపైకి తీసుకురావాలని ప్రయత్నిస్తుంటాడు. అలా చేస్తే తన కోరికలన్నీ నెరవేరడంతో పాటు తాను గొప్ప హీరోగా మారవచ్చని అతని బాబాయ్ సీఈఓ (నరేష్ వీకే) నమ్మిస్తాడు. చివరకు 25 ఏళ్ల నిరీక్షణ తర్వాత సూరి ప్రయత్నం ఫలించి రంభ (రాశి సింగ్), ఊర్వశి (విష్ణుప్రియ), మేనక (ప్రిషా సింగ్) భూమిపైకి వస్తారు. అయితే తమ అనుమతి లేకుండా భూమికి వచ్చినందుకు ఇంద్రుడు (వెన్నెల కిషోర్) వారిని శపించి వారి శక్తులను తొలగిస్తాడు.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467